UNIVERSAL
LIBRARY
OU_204749
LIBRARY
UNIVERSAL

OUP 901—26 3 70—5 000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No

Accession No 74

Author

Title

This book should be returned on or before the date last marked below

# ఉపహారము

*

శ్రీనివాస సోదరులు
శతావధానులు

*

తెలంగాణా రచయితల సంఘము
హైదరాబాదు

T 4343

1969

"కావ్యం యశసే ఽర్థకృతే
వ్యవహారవిదే శివేతరక్షతయే
సద్యః పరనిర్వృతయే
కాంతాసమ్మితతయోపదేశయుజే"

— శ్రీ మమ్మటాచార్యః

అజంతా ప్రింటర్సు, సికింద్రాబాదు

# విన్నతి

బాల్యకాలమునుండి పలుకుల నొక యెడుగడ మాత్రమే భారతికి సమర్పించుచున్న నోచితిని. ఆయా సందర్భములలో రచించిన పద్యములు, గేయములు, వచనపద్యములు ఇందు పొందుపరుపబడినవి. అందుచే నీఖండికలు వస్తు నిర్మాణ వైవిధ్యము గలిగియున్నవి. ఇందులోని "అంతే", "వినుడువారి" మొదలగు వచనపద్యాలు "వచనపద్యాలనే లక్షణగ్రంథంలో" ఉన్నట్లు నాపరిచినగా వ్రాసినవి. నా "మధుమాసము" ను "ప్రేమికము" చూచి ఆశాస్యముచిన పుంభావసరస్వతి, పూజ్యపాదులు శ్రీ శివశంకరస్వాములు వాత్సల్యమునను, "దివిటీ" నెత్తిన మా చిరుఁత్రము మున్ముందుగ్రము వాకు వివరణలు దారిపిలిచెని, ఈ ఖండకావ్యసముచ్చయమును సౌజన్యముతో ప్రకటించిన తెలంగాణా రచయితల సంఘమునకును నా కృతజ్ఞతలు.

"మరిగిపోవుచుండిన మనస్సుప్రపంచ నిత్యం, మనస్సుచి విని నంలిక" లను నాటకమున ప్రతిఫలించు సజ్జనులగు విద్వాంసులు మన్నించి చేసినది యీ ప్రయత్న సాహసము. ఇందలి గుణలేశము సహృదయులపాలు, దోషములు ముద్రకులయగు వారికును దయచూపుదురు.

హైదరాబాదు
22-2-56

శ్రీనివాస శాస్త్రులు
శతావధానులు

ఒక సిద్ధాంతము నేడు వచ్చు;
అది ప్రత్యక్షంబగుఁ రేపె;
ఎంతకు నా త్రొక్కిన త్రోవయే
ఘనమటన్నఁ నవ్వరే విజ్ఞులు ?
ఎందుకు చిందుల్ ?
హృదయోత్థితం బయిన ఏదో దివ్య సందేశముఁ
ప్రకటింపంగ ప్రయత్న మిద్ది.
హృదయ గ్రాహ్యంబు,
అధీసాధ్యముఁ.

— శ్రీనివాస సోదరులు
"శబరి" నుండి.

# కృతజ్ఞతలు

దాదాపు రెండు దశాబ్దాలుగా సికింద్రాబాదులో నిశ్శబ్దంగా సాహిత్య వ్యవసాయం చేస్తున్న విద్వత్కవులు శ్రీయుతులు శ్రీనివాస సోదరులు. అతఃపూర్వం నూజివీడు మున్నగు సంస్థానములందును, మద్రాసు మొదలగు మహానగరములందును అవధానము లొనర్చి పండిత ప్రకాండుల ప్రశంసలకు పాత్రులైనారు. ఈ సోదరకవులు ఆశు కవిత్వాది ప్రక్రియలలోనే గాక రసవత్కావ్య సృజనంలో గూడా తమ మౌలికతను కనబరచినారు. వీరి 'ఓరుగల్లు కోట' అనే కావ్యం 'దేశాభిమాన కవిత్వం' లో ఉన్నతశ్రేణికి చెందినది. వీరి ఆంధ్రరాష్ట్రం, శబరి అనే పద్యకావ్యాలు, విచిత్ర రాఘవము, ఈశ్వరవిజయము, రాజ్యశ్రీ మున్నగు నాటకాలు, ప్రాథమిక విద్యాజగత్తునుండి ఉన్నతవిద్యా ప్రపంచంవరకు ఉపయుక్తములైన అనేక పాఠ్యగ్రంథాలు వీరి బహుముఖశక్తికి చక్కని తార్కాణాలు.

ప్రాచీన సంస్కృతాంధ్ర కావ్య లబ్ధపరిజ్ఞానంతో, నవనవోన్మేషప్రజ్ఞను జోడించి వీరు రచనావ్యాసంగం చేసినారు. అందు చేతనే వీరి రచనలు అటు ప్రాచీనులకూ ఇటు నవీనులకూ ఆనంద హేతువులైనవి.

వివిధదశలలో వీరు వ్రాసిన కావ్యఖండికల ఏరి ‘ఉపహారము’ రూపంగా తెలంగాణా రచయితల సంఘం పక్షాన ప్రచురిస్తున్నాము. ఈ కావ్యసముచ్చయం సంఘం ప్రచురణలకు వన్నె చేకూరుస్తుందని ఆశిస్తున్నాము. తమ రచనలను రచయితల సంఘం పక్షాన ప్రచురించడానికి సదవకాశం కల్పించిన శ్రీయుతులు శ్రీనివాస సోదరులకు హార్దిక కృతజ్ఞతలు.

ఇట్లు
సి. నారాయణరెడ్డి
ప్రధాన కార్యదర్శి

తెలంగాణా రచయితల సంఘం,
హైద్రాబాదు, 28-2-56.

# ఆమోదము

శ్రీమాన్ శ్రీనివాస సోదర కవులు వివిధప్రదేశములలో శతావధానములు చేసి, ఆంధ్రదేశమున ఖ్యాతి గాంచినవారు. ఈ విద్వత్కవులు వాగ్విలాసముగ వాగ్దేవి నారాధించుటయే కాక ఉత్తమగ్రంథము లనేకము రచించి వన్నె కెక్కినారు. పద్యకావ్యములు, నాటకములు, నాటికలు, ఉపన్యాసంజాతము లైనవెన్నియో యున్నవి. భర్తృహరినిర్వేదము, జానకీపరిణయము మొదలగుసంస్కృత నాటకముల నాంధ్రీకరించినారు. బాలబాలికల కుపయుక్త మగు గ్రంథసందోహ మెంతయో సృజించినారు. "ఉపహారము" అను నీఖండకావ్య సముచ్చయమును భారతీదేవికి ఉపహారముగా నిప్పుడు సమర్పించుచున్నారు.

మహాకవులమార్గము ననుసరించి, అలంకార వ్యాకరణాది శాస్త్రములలో నిష్ణాతులై కవిత్వప్రౌఢిమ కల ఈ సోదరయుగళము వస్తువైవిధ్యముతో ఖండకృతులు మధురముగా రచించినారు. భగవద్గుణానుసంధానము, దేశభక్తి, మహాపురుష సంకీర్తనముచే కాక ప్రాచీన ద్రావిడభాషనుండి పాశురములను, పారసీక భాష

నుండి రుబాయీని ఇం దనుసంధించినారు. వీరిరచన- వస్తు వెట్టిది యైనను హృదయంగమముగా నుండును.

ఈ సందోహములో ఒక వైచిత్రి కానవచ్చుచున్నది. కొన్నికొన్ని ఖండకృతుల శీర్షికలే చిత్రముగా నున్నవి. కొన్నిటిలో అనుసరించిన మార్గములో వక్రిమ గోచరించుచున్నది. సంప్రదాయమార్గగాము లగు నీవిద్వత్కవులు ఆయా ఖండకృతులను ఏదోవ్యాజమున రచించినట్లు లవగత మగుచున్నది. ఈ కాలమున వివిధరంగ ములలో మార్గవైపరీత్యము కనబడుచుండుట బహుజనానుభవమే. ఏతత్కవులు అట్టి మార్గములను సరిదిద్దుటకై హేళన నాధారము చేసికొన్నట్లు గ్రహింపవచ్చును. సహృదయు లగు పఠితలు ఆయా కృతులలోని కాకువును గ్రహించి యానందింతు రని విశ్వాసము.

శ్రియఃపతికటాక్షమువలన ఈ సోదరద్వయము ఆయురారోగ్యై శ్వర్యాభివృద్ధి నందుచు ఉద్గ్రంథములను రచించుచుందురు గాక యని నాయాశాస్యము !

సాహితీసమితి, తెనాలి
ఫిబ్రవరి 21, 1956

శ్రీ శివశంకర స్వామీ

# దీపిక

కవి పనితనము ఆతని ప్రజ్ఞపైననే గాక ఆతని చిరకాలానుభవముపైనను, అభ్యాసముపైనను ఆధారపడియుండును. అపూర్వ వస్తు నిర్మాణ క్షమయైన ప్రజ్ఞ యుండినంతమాత్రమున ఆతడు తగు రీతిని ఆ ప్రజ్ఞకు న్యాయము చేయలేడు. వికారమైన శిలలకు సుందరాకారమును కల్పించు శిల్పియుక్తికి గల చిరంతనానుభవమే నిశ్శబ్దమైన శబ్దములలో అపూర్వ ధ్వనిని చొప్పించగల కవి లేఖిని కుండవలయును. ప్రజ్ఞయందే అభ్యాసమున్నదని కొందరనవచ్చును. కాని అభ్యాసమునకు పూర్వమే ప్రజ్ఞ మెరపువలె కవి హృదయమున భాసించుచు రచనకు పురికొల్పును. ఆ ప్రోత్సాహముతో నాతడు రచనను సాగించును. భాషలో పరిశుద్ధత, సంపన్నత ఏర్పడుటకు నీ యభ్యాస మెంతగనో తోడుపడును. తాను ప్రబోధించు విషయమువైపు పాఠకుని గొంపోవుటకు కావలసిన రీతి, శయ్యా, పాకాలంకార, కల్పనాదులు సమర్థవంతముగానుండుట కభ్యాస మవసరము. దైవదత్తమైన మహాప్రతిభ కలవాడును మొదటనే మహాకావ్యము వ్రాయగల డనుటను

నేనమ్మను. క్రమాభ్యాస పరిణామ పర్యవసానమే ఉత్తమ రచనా సృష్టి. మనకు పూర్వులైనవారి అనుభవములతో మన అనుభవమును జోడించి పురోగమించవలయును కదా !

శ్రీ శ్రీనివాస సోదరులు చిరకాలముగా కవితా వ్యవసాయము నెరపుచున్న విద్వాంసులు, శతావధానులు, బహు గ్రంథకర్తలు. ఈ "ఉపహారము" వారప్పుడప్పుడు రచించిన ఖండకృతుల సంపుటి. వారి రచనల కొన్నింటిని నా బాల్యముననె పఠించితిని. వ్రాసి వ్రాసి మెరుగెక్కిన వారి కవితా రేఖనే యుచితమైన పద్యము హృద్యముగా నుండకపోవుటెట్లు: 1940 సంవత్సరమున భారతిలో వారి "మహోభరాటా" కావ్యమందలి "గతజల సేతుబంధన పర్వము" చదివితిని. వివక్షితార్థము నిరాకులముగా నుండెడి సలక్షణమైన వారి కవిత ఆధునిక యువకుల కొరవడిగా నుండదగినది. ఈనాటి కొందరు రచయితల రచనలయందర్థము కన్న అయోమయము మెండు. లోకస్థితియే అయోమయముగా నున్నది గనుక దానికి ప్రతిబింబాకారము నందిన రచనయు నట్లే యుండునని కొందరందురు. అది కొంతవరకు నిజమే కావచ్చును. కాని కవి ఛాయాగ్రాహకుడు కాడుగనుక తాను అయోమయమును తొలగించి రమ్యతను చిత్రించవలెను. వెనుక ఋషులే కవులయినారు. నేడు కవులు ఋషులు కావలెను. ఋషులనగా సన్యాసులని గాని, అరణ్యములం దుండవలెననిగాని కాదు. "కలివేళను కవి

వినుతే మోనుర్" అని అప్పకవి వాక్రుచ్చినాడు. హృదయమునకు నారోగ్యము ప్రసాదించగల శక్తి కవితకుం కలదు. నేడు యాంత్రికముగా నభివృద్ధిచెందిన ప్రపంచమున హృదయారోగ్యము తగ్గినది. అది యొసంగు దాట్పు కవిది. కులమతములు గ్రుచ్చుకొను కాలమున వాటికి అతీతుడుగా కవి వ్యవహరించి సామరస్యము సాధించినాడు. నేడు నల్లె ఛిన్నరాజకీయ పక్షములను నాటి ఆతడు మనోలోకమును విశాలపరచి కాంతి వెదజల్లెను.

మహాకవి గెటే ఒకచోట వ్రాసినాడు. "నా కో మానవుడు మూగవాడగును. కాని నా బాధను చెప్పగల శక్తిని దేవుడు నాకుం మాత్ర ప్రసాదించాడు." ప్యాలాక్ అను రచయిత తన ఒకానొక పాత్ర మృతిని వర్ణించునప్పుడు తాను అస్వస్థతనొంది వైద్యసహాయము కోరెనట. అట్టి శోభ కవికి గలుగవలయును. ఆ పరకాయ ప్రవేశశక్తియు నుండవలెను.

అలంకారాదులు కావ్యమునకు దేహము. వస్తువు ఆత్మ. శ్రీ శ్రీనివాస సోదరుల "ఉపహారము" లోని వస్తువు ఒక్కటి కాదు. దేశము, జాతి, నీతి, ధర్మము, శృంగారము మున్నగున వన్నియు వస్తువులే. రసపుష్టివలన అవి మనకు సాత్మ్యములగుచున్నవి.

కావ్యములు రెండు విధములు, వస్తు ప్రధానములు. అలంకార ప్రధానములు అని. కొందరికి ఒకతీరు కావ్యము రుచించును;

మరి కొందరి కింకొరీతి రుచించును. వస్త్వలంకారములు రెండును ప్రధానములుగానే యుండునట్లును వ్రాయవచ్చును. దీని కుదాహరణగా వస్తుకృతాలంకార ధ్వనిని చెప్పవచ్చును. అదియే నా కుపాదేయము.

మన పూర్వ ప్రశస్తి చెప్పుకొనుట డంబము కానేరదు. అది ఆత్మగౌరవము చేకూర్చును. శ్రీనివాస సోదరులు "మహా ఘరాటా" అను శీర్షిక క్రింద——

"మా బంటు చిందిన మహనీయ రక్త బిం
దులలోన స్వర్గముల్ మొలిచె నంట!
మా కవి కలమూరు మారంద ధారయే
అభ్రగంగారూప మందె నంట!
మా పాప కనులలో మలసిన శౌర్యాగ్ని
మృదుని మూడవకంట మెరసె నంట!
మా చేరి బొజ్జలో మసలునూహాలు జగ
త్సర్వస్వ మానికా జాలమంట!
అసలు మానేల అవనీ గళావలంబి
రత్న రంజిత సౌవర్ణ లలిత పదక
మనుకొనెద, కాకయున్న నీ ఘనత గలదె
అన్యదేశాల తలక్రిందులైనగాని."

అను పద్యమున తమ దేశాభిమానమును వీర రసప్రధానముగా చెప్పినారు. ఈ పద్యము మనసుకో చక్కని ఉత్సాహమును కలిగించుచున్నది. ఇట్టివే ఇంకొకటి రెండు చక్కని పద్యములు:

"ఒక గడ్డిపోచయే సకల లోకేశుల
    అంతుతేల్చు మహాస్త్ర మయ్యె నెచట !
కోతిమూకలు చేరి కోడిగంబున నంటు
    ఫీశుని యూట కట్టించె నెచట !
పాల చెక్కుల పాప పగపాడి మగపాడి
    ఎలుక మీసము గడ్డి కలుపె నెచట !
తెల్లవారి మొగాల తెల్లవాఱిన యుష్ట
    పుం బిడ్డలు ముక్కు మొలిచె నెచట !
ఎచటి మంటు మగంటిమి కిపుడు గూడ
సాక్ష్యమిచ్చెడి జావాభ్రిహాటుదెల్ల !
అట్టి భారత భూమి"

"సామెతలోని లోకములు
    సారెకు నచ్చెఱుంగొల్పు నావి ధ
క్కా మజిలిన్న జిగ్గిగలు,
    కాన్పురు సాలుల ప్త్రికల్, జరీ

పూ మెరమెచ్చు చీరల
యపూర్వ సుశిక్షిత హస్తచాతురీ
శ్రీ మహిమమ్ములున్, వివిధ
సీమల వేసము తీరు తీయముల్ !”

చరిత్రలో దాస్య శృంఖలాబద్ధయై యున్న మాతృమూర్తికి విముక్తి లభించిన శుభతరుణము నేటేట జ్ఞాపకమునకు తెచ్చు క్రొత్త పండుగు ఆగస్టు 15. 1949 వ సంవత్సరపు ఆగస్టు 15 వ తేదీని—

“కాలంబిట్టులు మారునంచు, మన
సంకల్పంబు లీడేరునం,
చీలో నిట్లు స్వతంత్ర పౌర సుషమా
హేవాకము ల్గాంతు మం,
చీలా గిచ్చట శాంతి భద్రతలతో
నేముందు మంచున్ మదిన్
హేలామాత్రము నాడు తోచెనటె !”

అని స్వతంత్రతా ప్రాప్తిపై తమకు గల చిరకాల కాంక్షను, తెలంగాణ విముక్తిని, రజ్వీ ఈర్ష్యాగ్ని చల్లారుటను పై పద్యమున ప్రదర్శించినారు.

భారతీయతకు తోడు తెలుగుదనముపై వీరికి గల రక్తియు వీరి పద్యములందు గాన్పించును. "నా దీక్ష" అను శీర్షిక క్రింద వీరు తమ దీక్ష నిట్లు చెప్పుచున్నారు.

"పరుల మేరలకొర నాసపడను నేను,
సూది మోపినయంత నాచోటు విడువ.
పోరు కోరను, కవిసిన నూరకుండ
నేది యెటులున్న ధర్మమే నాదు దీక్ష."

"రాష్ట్రసాధన" మున్నగు ఖండికయు గూడ నిట్టి తెలుగు అభిమానమును స్పష్టముగా ద్యోతమానము చేయుచున్నవి. "రాష్ట్రసిద్ధి" యను శీర్షికక్రింద వీరు—

"నలుబదియేండ్లుగా కలగనన్
నిజమయ్యెను నేడు: కొంతలో
గలిగెను కొంత నిర్వృతి
యఖండ మహాభవనమ్మునందు; మా
యిలు నొక రూపమందెనని
యింతకె యెంతయు పొంగిపోవు నా
తెలుగుల పున్నెముల్ వరుస
తీరుత నల్గడ తోరణమ్ములన్."

అనినారు. అవును తెలుగువారి కొరకు ఇర్లేర్పడినది. కాని అది సరి పోదు. ఇంకొక కోటిమంది వేరొకయింట నున్నారు. యూతుకోట్ల కుటుంబము ఏకగృహ నివాసమొనర్చవలె గదా!

ఇవెగాక వీరు చక్కని అనువాదములు కొన్ని చేసినారు. వీనిలో పేర్కొన దగినవి పండితరాజు "భామినీ విలాసము" లోని "అన్యాపదేశ"మందలి కొన్ని శ్లోకములకు తెలుగునేత. మరియు తిరుప్పల్లాండు, తిరువాయ్‌మొళి ప్రబంధములలోని కొన్ని పాశురముల కనువాదములు.

జగన్నాథ పండితరాజు భామినీవిలాసము అత్యంత ప్రియ మైన కృతి. అందు అన్యాపదేశము, శృంగార సముల్లాసము, కరుణా సముల్లాసము, శాంతి సముల్లాస మని నాల్గు భాగములు కలవు. కరుణా సముల్లాసము విషయ ప్రధానము. కవి తన ప్రియా వియోగ దుఃఖమునే అందు చెప్పినట్లున్నాడు.

శ్రీనివాస సోదరులు సంస్కృతాంధ్ర ద్రావిడాంగ్లాది భాషలయందు చక్కని అభినివేశము కలవారగుట వలన వాని నుండి అనువాదములు చేయునప్పుడు ఎట్టి రసభంగము కాకుండు నట్లు ఎంతో నిపుణత చూపినారు. ఉదాహరణకా భామినీ విలా సములోని శ్లోకములను చూపి వాటికి వీరొనర్చిన తెలుగునేత కూడా చూపుదును.

"అతి పరిచయా దవజ్ఞా
సంతత గమనా దనాదరో భవతి:
మలయే భిల్ల పురంధ్రీ
చందన తరుకాష్ఠ మింధనం కురుతే"

—పండితరాజు

"అతి పరిచయమ్ముచేత మర్యాద తగ్గు
తరచు కలియుటచే ననాదరము కలుగు
మంచి గంధపు కట్టెను మలయగిరిని
భిల్లసతి వాడదే కట్టెపుల్లగాగ!

— శ్రీనివాస సోదరులు

"కిం మాలతి! మ్లాయసి? మాం విహాయ
చుచుంబ తుంబీ కుసుమం షడంఘ్రిః
లోకే చతుర్భిశ్చరణైః పశుస్స్యాత్
స షడ్భి రత్యర్థపశు ర్న కిం స్యాత్"

—పండితరాజు

"నను విడచి తుమ్మి ముద్దిడి కొనియె నకట!
తుమ్మెద" యటంచు మాలతీ! తూలనేల?
పాదములు నాల్గు గల్గనౌ పశువు, పదము
లాఱగుట పశువున్నజ యగు నరందు.

—శ్రీనివాస సోదరులు

ఎంత చక్కని యనువాదము! ఇట్లెన్నో నని చూపవచ్చును. విష్ణు చిత్తుని ప్రగాఢ భక్తిభావము చెడకుండునట్లు "తిరుప్పల్లాండు"ను తెలుగు సేసినారు. "తిరుమల" కూడ వాగున్నది.

హాస్యమునుగూర్చు చిత్రమైన "త్రిమూర్తుల సంసారము" లోని ప్రతి పద్యము వింటగా నున్నది. ఘూర్జి దేవుల గూర్చి చెప్పుచు——

"కఠినాత్మురాలు సల్కాదు పల్కా దొక భార్య,
మరియోర్తు పొరుగిండ్ల మరగియుండు"

ననుట ఎంతో ఉచితముగ నున్నది.

"........వకపికర్తై దిద్దసలవి గాని
తనడు సంసారమును జూచి తనువులోసి
సృష్టి సంహారదక్షుడౌ శివుడుగూడ
వేఱు గతిలేక వాసుకివిషము ద్రావె."

ననుటయు కడు సమంజసముగా నున్నది.

వీరు గాంధీమహాత్ముని గూర్చి వ్రాయుచోటనెల్ల మైమరచి తమరు హృదయమునగల క్షోభను సంపూర్ణముగా ప్రదర్శింతురు. ఇది గెటే మహాకవి అంతటివాడు వ్రాయవలసినది. జాతిపిత పడినపాట్లు, తుదకాయనకు దేశీయు లొనర్చిన సమ్మానము ఎవరి హృదయముల క్షోభ కల్గింపదు? ఆ క్షోభ సంస్కారవశమున నీ కవులలో పతాక పద మంటినది. కావుననే బాపూజీ కొసంగిన

"బాష్పాంజలి" లోని ప్రతి పదము కరుణామయమై ముట్టిన కన్నీ రొల్కునట్లున్నది.

ఇక వీరి గేయ రచనారీతిని గూర్చి కొంత ముచ్చటింతును. పాడ వీలులేని వానికి గూడ గేయములను పేరేలకో లోకమున పడినది. వచనముపలె నుండు పంక్తులు వ్రాసియు కొందరు వానిని గేయము లనుచున్నారు. గొంతెత్తి చదివినచో వచనమే గేయ మగునా ? గణప్రధానమైనది పద్యము, తాళప్రధానమైనది గేయము కావలెను. వీరి "దీపావళి, భారతసారం" మున్నగునవి గేయములు. వీనిని రచించుటయందు గూడ వీరు పద్యములందువలె తమ నిష్ణాతృత్వమును ప్రదర్శించినారు.

"మానవ మహిషాసురులను
మార్చివేయు దుర్గాంబిక
శరదాకాశ సుహాసం
భాసించే దీపావళి
కావలె నొక దీపావళి
క్రాంతి భావ దీపావళి."

నాకువలెనే వీరికిని 'దీపముల చుట్టుగల చీకటి హెచ్చా ? దీపముల కాంతి హెచ్చా?' అను సందేహము పొడమినది. లోకమున మంచికి కన్న చెడుకే ఎక్కుడు బలముండును. చెడు విచ్చలవిడిగా వ్యవ హరించును. మంచి అణగి మణగి యుండును. కాని తాత్కాలిక

ముగా చెడు విజృంభించినను తుదిని మంచికే విజయము. గాఢాంధ కారము చిన్ని దీపమును మ్రింగ జూచినను తుదిని జ్యోతియే జయమందును. దీనిని వీరిట్లు చెప్పుచున్నారు—

"దీపం వెలుగే హెచ్చా ?
దీపానికి నలువంకల
సంకులమై పంకిలమై
మేకొను చీకటి హెచ్చా ?
కనుపండువు దీపావళి
కనజాలని చీకటి పక్షని
అనుకోకుడు—అందరికిని
అభిలషితమే దీపావళి
కావలె నొక దీపావళి
క్రాంతిభావ దీపావళి"

నిరాశామయమైన హృదయమున దీపము వెలిగించగల బలమైన గీతమీ "దీపావళి."

తెలంగాణమం దాంధ్రోద్యమ పితామహులును, రాష్ట్రపతి యొసగిన "పద్మభూషణ" బిరుదాంచితులునైన శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారిని గూర్చిన పద్యములను "ఉపహారము"న చేర్చుట ప్రత్యేక విశిష్టతను గూర్చుచున్నది. రాక్షసుల పాలననాడు మానవులలో చైతన్యమును కలిగించి, శక్తిని

ప్రసాదించిన దేవత ఆయన. "పద్యోపహారము"న నీ క్రింది పద్యములు చూడుడు.

"చేయఁగరాని యెల్లపని
 చేసితి: వ్రాయఁగరాని యంతయున్
వ్రాయక మానవైతి; తపుడు,
 పల్కఁగరానిది పల్కితీరితి: తీ
తీయము నొందు టబ్బురము !
 దేనికి రాతకు పేరువచ్చు ! ల
బ్బాయెం నోటి తీయటము
 భావి మహాంధ్రము తీయనౌనటుల్."

"ఏ యాంధ్రోద్యమమేని చెప్పనగు,
 నీ హృద్య ప్రసంగావళీ
దాయంబంపక యున్న; నెంచయిన
 గ్రంథాగార సంస్థాపన
ధ్యేయం బంకురించెమ్మిగాగ భవ
 దుద్దీప్త ప్రచార ప్రభా
నాయంబై కనుపట్టు దాని మెల
 పానాడేని యీనాడునేన్.

అశేష ప్రజ్ఞా ధురీణులైన శ్రీ శ్రీనివాస సోదరుల ప్రతి పద్యము రసోదయకరము. వీరు నా కగ్రజులవంటివారు. నాపైగల వాత్స ల్యమున తమ "ఉపహారము"నకు "దీపిక" నెత్తు మనిరి. నాకు వారితో గల సాన్నిహిత్య మీ గౌరవమును ప్రసాదించినది. మానవ హృదయములపై బలమైన ప్రభావమును వేయగలశక్తి కవితకు గలదు. దాని నారాధించువారు లోకారాధ్యు లగుదురు. వారే అప్పకవి చెప్పిన మౌనులు. వ్యాస వాల్మీకుల ప్రభావము శంకరాచార్య, గాంధి మహాత్ములపై పడలేదా? ఈ నాటి ఉత్తమ కవుల ప్రభావము మహా ప్రజలపై పడకమానదు. కావున ప్రజా జీవితములను కళ్యాణవంతముగా మలచగల శక్తి కవీశ్వ రులకు కలదు. అట్టి కవీశ్వరులలో చేరినవారు శ్రీ శ్రీనివాస సోద రులు. వారి ప్రతి కావ్యఖండము రసనకేగాక మనసునకు తీపి నిచ్చుచున్నది. సహృదయులైన పాఠకోత్తములు ఈ కావ్యముల యందలి ఉదాత్తతను, గంభీరతను ఎరిగి ఆనందింతురని ఆశింతును.

ఈ పొత్తమును ప్రకటించి ఆంధ్ర సాహితీ లోకమునకు సేవ యొనర్చిన తెలంగాణా రచయితల సంఘమువారును శ్లాఘా పాత్రులు.

ఈ కవులు రచనా విషయమున తమకు గల యభిప్రా యము నీ క్రింది పద్యమున వ్యక్తపరచినారు. వారితో సంపూర్ణ ముగా ఏకీభవించుచు ఆ పద్యము నీక్రింద ఉదాహరించి ముగింతును.

"చక్కని భావముల్ మన ప్రజాహృదయమ్ముల కెక్కునట్లుగా
చిక్కని తేట తెల్గున రచింపుము, నింపుము తెల్గు వెల్గులన్
దిక్కుల నెల్లెడన్, తెలివితేటల బంగరు పూలదండలన్
తక్కిన యెల్లవారల మనమ్ముల నే పిడికెంటఁబట్టుమా."

(పుట ౫)

28-11-1955
హైదరాబాదు

ఇట్లు
దాశరథి



# అనుక్రమణిక


| | |
|---|---|
| నివేదన | ౧ |
| కవిత్వము | ౨ |
| మహోధరాటా | ౬ |
| వింతబేరము | ౧౨ |
| సర్వజిత్తు ఉగాది | ౧౫ |
| వేగుచుక్క ఉదయించెను ! | ౧౭ |
| మానవతిరో ! | ౧౯ |
| తిరుప్పళ్లాండు | ౨౦ |
| బాపూజీ ! | ౨౯ |
| సర్వనిర్వాహకా ! | ౩౧ |
| బాష్పాంజలి | ౩౮ |
| **15 ఆగస్టు, 1948** | ౪౫ |
| **15 ఆగస్టు, 1949** | ౪౭ |
| పటేలు | ౫౧ |
| **26 జనవరి, 1951** | ౫౨ |
| ఖరఉగాది | ౫౪ |
| ఆశాస్యము | ౫౬ |
| యోగము | ౫౮ |
| నా దీక్ష | ౫౯ |

| | |
|---|---|
| మాఋవలె | ౬౧ |
| రాష్ట్రసాధన | ౬౫ |
| అంతే | ౬౭ |
| గణతంత్రం | ౬౮ |
| దిగుడుబావి | ౭౦ |
| ఆశీస్సు | ౭౪ |
| చిన్న నాన్న! | ౭౬ |
| రాష్ట్రసిద్ధి | ౭౮ |
| త్రిమూర్తుల సంసారం | ౮౧ |
| దివాంధము | ౮౪ |
| ఆర్తి ప్రబంధము - ౧ | ౮౫ |
| ఆర్తి ప్రబంధము - ౨ | ౮౮ |
| చావు! | ౯౨ |
| విన్నపము | ౯౩ |
| తిరుమల | ౯౪ |
| భామినీ విలాసము - ౧ | ౯౮ |
| భారతసారం | ౧౦౨ |
| మా పౌరుషము | ౧౦౪ |
| పద్యోపహారము | ౧౦౫ |
| కుసుమము | ౧౦౮ |
| దీపావళి | ౧౧౧ |

# నివేదన

జ్ఞానానంద మయోజ్జ్వల ప్రణవ
విశ్వస్వస్వరూపా ! సదా
ధ్యానోన్మత్త మునీంద్ర చిత్త సలయ
ల్లాస్య స్ఫుటోత్సాహా ! మ
న్మానస్యంబు పయస్య మియ్యది భవ
న్మాధుర్య ధుర్యేంద్రియ
శ్రీ నత్యుత్తమ రుచ్యమై సహృదయ
స్వీకార్యతం గాంచుతన్.

# కవిత్వము

"నా కవనమ్ము గన్గొని
అజా యయినన్ దయసేయువాడు రే
డీ కలికాల మిట్లు నశియించె"
నటంచు కృశించె దేలనోయీ!
కవిసార్వభౌమ!
గుఱుతింప విదేమిటి నీదు లోపమున్?
తేకువ జూచుకోవలదె
దేశము, కాలము, పాత్ర మింతయున్?

ఆ కాలమ్మిది కాదు,
నాటి రసిక వ్యాసంగ
మీనాడు స్వప్నాకారమ్మునగూడ రాదు,
కవితానందైక తంద్రాళుడౌ

క్ష్మాకాంతుం డొకడేని లేడు-
ఇట నినున్ జాంబూనదాది ప్రపంచై
కోర్కుల్ సవరించి మంచుటకు:
ఏలా స్వప్న సంచారముల్ ?

నిను పోషింపగ దగ్గ దిప్పుడు ప్రజానీకమ్మొకా,
తన్మనః ప్రణిపాతమ్ముగ
కావ్య శిల్పమును గూర్పంగాపలెంగాని-
నేడును నీ ప్రేమ కవిత్వ తత్త్వముల యాటోపంబులా ?
నిండీ నిండని పొట్టల్ కసునోటు !
వారి కవి నేడా విస్మరింపంబడెన్ !

౨

లయలు గులుకుచు నటియించు
లక్షలాది పదములున్నవి నీదు జిహ్వాంగణమున
పేదవారల యెదనిండి ప్రిదిలిపోవు
దుఃఖ రసమెంత యున్నదో తూచుకొనుము.

ప్రజల హృదయమ్ములే లేఖ్య పత్రములుగ
ప్రజలలో నీ వొకండవై -
ప్రజల కొఱకు - ప్రజల చేతులతో

వ్రాయవలయు నోయి,
అపుడె నీకృషి సార్థకంబగును సుమ్మి.

సాంఙ్ఞికం బటంచు
సక్రియలిజమంచు
ఇంచుమించు ప్రజల కేమి తెలియనట్టి
పారిభాషి కాడంబరము గల
కవిత వ్రాసిపోతు వెవరికొఱకు ?

నీవు వ్రాసిన కవితలు నీకె తెలియు,
ఒక్కొకప్పుడు అదికూడ చిక్కుయగును,
ఇంక నీవది అచ్చువేయించి,
"కొనరు ప్రజ" లటందువు,
నీవెట్టి పాడుగాను !

పద్య వాఙ్మయమునకు ప్రాపకములేని
పాడుయోగము మూల
మిప్పటికినేని తెలిసి పోయినదా, లేద ?
తేట తెలుగు పలుకు దలపుల
నాశ్రయింపంగ జనుము.

ఆంగ్లమున జూచి
అట్టివే ఆంధ్రమందు నుండవలెనని తలచి
అయోమయంబు సృష్టిసేయుచునుందు
విదెందు కోయి ?
సంప్రదాయ సమన్వయ శక్తి లేక.

భావములు విప్పి
ప్రజముందు పఱచి చూపు
మెల్లరకు తెల్లమగు భాషయే గ్రహించి,
బాగుపడెదరు గద పరస్పరము దాన !
భావకవిరాజ !
వేఱుండి ఫలము లేదు.

చక్కని భావముల్
మన ప్రజా హృదయమ్ముల కెక్కునట్లుగా
చిక్కని తేటతెల్గున రచింపుము,
నింపుము తెల్గు వెల్గులన్ దిక్కుల నెల్లెడన్,
తెలివి తేటల బంగరు పూలదండలన్
తక్కిన యెల్లవారల మనమ్ముల
నీ పిడికింట బట్టుమా !

*[1939]*

# మహాభరాటా

(గతజల సేతుబంధన పర్వము)

గతజల సేతుబంధనముగా
      వలపోసెడి భారతీయులన్
జతపడి యుంటనే కుతల
      నామము భూమికి సార్థకమ్ముగా
సతికిన దేమొకో! జడము
      లాత్మలు, చేతనముల్ జడమ్ము లీ
గతి తలక్రిందు సృష్టి విధి
      గానికి 'బర్తర' ఫేల కూడదో?

తిలకింప న్నవఖండ మండల వినే
      తృత్వంపు పాలింపు నిం
పులు!- వ్యూహమ్ముల మీద వ్యూహనివహమ్ముల్
      క్రమ్మి చిమ్మించు మిం
చులు! - మజ్జీవిత భారతీయ చరిత
      స్రోతస్విని వీచికా
కలగితీ పులకీకృతమ్ము లడవుల్
      కాంచెన్ మహాభాగ్యమున్!

మసిరెపై బూజుపట్టిన మన యథర్వ
ణుని మహాజిహ్వాకను కనుగొనుడు ! కొంత
చెదలు పట్టిన మిగిలిన పదములైన
గదిసి పరులకు పండించు కదనమణులు !

సామెతలోని లోకములు
        సారెకు నచ్చెఱుగొల్పు నాటి థ
క్కా మజిలిస్ల జిగ్జిగలు,
        కొన్పురు సాలుల తహ్తిశల్, జరీ
పూ మెఱమెచ్చు చీరల
        యపూర్వ సుశిక్షిత హస్తచాతురీ
శ్రీ మహిమమ్ములున్, వివిధ
        సీమల వేసము తీరు తీయముల్ !

తన ఝుంకార సుధారసాన కవితా
        తాదాత్మ్యముం బొందు నె
మ్మనమం దూరు సముజ్జ్వల ప్రతిభతో
        మానంపు బంగారపుం

దునుకల్ కూరిచి నూరి మాయిరవు నింతుల్
వీరమూర్తి ప్రస
ర్జన వైదగ్ధ్యము జూప, నేపలరు మా
రాట్నంబు సామాన్యమా ?

పదియార్వన్నెల వన్నెకాని పస
పైపై బోవ మందస్మితం
బదలింపన్, నవ మోహనాంగముల
యొయ్యారంబు తోల్కాడు న
ర్వదియున్నాల్గు కలల్ విలాసమయమౌ
స్వప్రాణ సౌధంబునన్
పదిలింపంగల యంగనామణుల
సంతానంబె మే మక్కటా !

శోకరసమ్ము దమ్ముగొని,
సూనృత ధార్మిక మర్మ బీజముల్
చేకొని, కాళికా కరుణ
చిందులలో కమనీయ కావ్య నా

ట్యాకృతి సస్య సంతతి
నహర్నిశముం గని పెంచినట్టి మా
భూ కలవాణికిన్ గళము
బొంగురు వోయెను, పుత్రకృత్యమై.

ధ్వని సిద్ధాంత రహస్య రత్నము కణాద
స్వామి గంభీర వా
గ్వనధిన్ మున్నెపుడో బయల్పడియె; ద్వై
వాయవ్య సంయోగ సం
జనితం బీ జల మంట బుగ్వెపిన
ఘోషాలీనమైయుండె; ఎ
న్నని వాకొందును ! జ్ఞానభాను డుదితుం
డై నాడు **మా**యాళనే.

మాబంటు చిందిన మహనీయ రక్త బిం
దులలోన స్వర్గముల్ మొలిచెనంట !
మా కవి కల మూరు మారంద ధారయే
అభ్రగంగారూప మందెనంట !

మా పాప కనులలో మలసిన శౌర్యాగ్ని
మృదుని మూడవకంట మెఱసెనంట !
మాబేరి వొజ్జలో మసలు నూహాలు జగ
త్సర్వస్వ మానిరా జాలమంట !

అసలు మానేల అపనీ గళావలంబి
రత్న రంజిత సౌవర్ణ లలిత పదక
మనుకొనెద, కాకయున్న నీ ఘనత కలదె
అన్యదేశాల తలక్రింద నైనగాని ?

మా ఋషీశ్వర తపో మాంగల్య దీపిక
లెల్ల యుల్లముల దీపించు నాడు,
మా జైత్రయాత్రా సమారంభ భేరిక
లెల్ల దిక్కరుల జంకించునాడు,
మా మహాపురుష నిర్మలమూర్తి శిల్పమ్ము
లెల్ల ఖండాల నిల్పించు నాడు,
మా వాక్సతీ ముగ్ధ మధుర పదన్యాస
మెల్లర మైమఱపించునాడు,

అష్ట దిక్పాలకులను మాయముంచునుండె
ఎన్నుకొన్నాడు రావోయి ! ఈ మహాగ్ర
జీవి ఆనాటి జన్మలో నే ఏవిష్టు
డోకదా !— మాట పెదలి రావున్న దింక.

ఒక గడ్డిపోచయే సకల లోకేశుం
అంతుతేల్చు మహాస్త్రమయ్యె నెచట !
కోతి మూకలు చేరి కోడిగంబున నంబు
ధీశుని యాట కట్టించె నెచట !
పాలచెక్కుల పాప పగపాడి మగపాడి
కలుపు మీసము గడ్డిగలచె నెచట !
తెల్లవారి మొగాల తెల్లవాటిన యుద్ధ
పుంబద్ధతులు మున్నె మొలిచె నెచట !

ఎచటి బంటు మగంటిమి కిపుడు గూడ
సాక్ష్యమిచ్చెడి జావాభ్రిహాము లెల్ల !
అట్టి భారతభూమి పరాస్తమయ్యె !
పుట్టిమునిగెనా ! కలి యేల పుట్టవలయు !

*[1940]*

# వింతబేరము

కవి

కొనరయ్య రసికులు క్రొంగ్రొత్త సరకు !
నాణెమైన సరకు ! నవకాల సరకు !
ఖండాంతరమునుండి కష్టించి తెచ్చి
మీ సంతసమునకై మేమమ్మ సరకు !
పాత పురాణాలు పాఱవేయండి
కొనరయ్య రసికులు క్రొంగ్రొత్త సరకు !

రసికుడు

ఓయబ్బి ! చూపించు ఉన్న రకాలు,
క్రొత్త రకాలకై చిత్త మెన్నాండ్ల
నుండియో యుత్కంఠ నొంది కుందెడిని,
ఏవేవి ? తెచ్చిన వెల్ల చూపించు.

## కవి

ఇది మిస్టిసిజమందు, రిది గాంగవారి
స్వైర విహారము సలుపుచుండెడిది;
ఇది రొమాంటిసిజ మ్మిదే ఆంగ్లదేశ
మాది నాగరికతా ప్రారంభకముల
నెత్తిపై దేవతై అత్తమిల్లిసది;

ఇది రియలిజము, మేమిది లభింపంగ
పొందిన కష్ట మెప్పుడు నొందలేదు;
సరిక్రొత్తదిది చూడు సర్వోత్తమంబు
సర్రియలిజము ప్రశస్తతమంబు;

ఇవి క్రొత్త ఎక్స్ప్రెషన్, న్నివి నవీనతమ
పాశ్చాత్య కవితా ప్రపంచ సంచితము,
లీయంద మేమందు నివి కొందురయ్య
స్వేచ్ఛా మహాభావ విమల గుచ్ఛములు,
క్రొత్త సమాసాలు, క్రొత్త పదాలు,
క్రొత్త రైమ్మును, సరిక్రొత్త మీటర్సు,
ఒకటేమి ? అప్టుడేటు కవిత్వ సీమ
ఏమూల నేమున్న నేది విన్పడిన
అది యెల్ల మా స్టాకునం దుండునండి !

## రసికుడు

ప్రొద్దస్తమానము పొట్ట తిప్పలకు
కొట్టుక కొట్టుక కొంపకు వచ్చు
మా మనస్సుల కింద మంచి వస్తువులు
దొరకు నన్నొన్నాను, దొరగోడు మాకు
దేనికద్బాయి ! నా దేశ నిసర్గ
సౌందర్యమును జెందు చక్కని రచన
రావతె. ఎందుకే కంగారు వ్రాత ?
తెలుగు దనంబు బొబ్బలి పాఱుచుండు,
తెలుగు వీరంబు చిందులు ద్రొక్కుచుండు
తెలుగు వ్రాతలు నాకు తెచ్చి యీవయ్య !
ఇంగిలీష్ తెలుగును, బెంగాలి తెలుగు
మా కెందుకయ్య ? బంపపుగోత వోలె
ఉన్న దాస్యాలకే ఉడుకెత్తుచుండ
క్రొత్త దాస్యంబు నా నెత్తి కెత్తంగ
యత్నింపకయ్య, పుణ్యము గల్గు నీకు.

[అక్టోబరు, 1943]

# సర్వజిత్తు ఉగాది

అన్ని ఋతువులు గ్రీష్మమే యైన
పలు ఏళ్ళు లరిగిన పిదప
భాగ్యమున జేసి
సర్వజి ద్వసంతము వచ్చె;
సమయ శోభ
సమధిక విశేష పరిశోభితముగ దోచె.

మన ప్రభుత్వపు శాఖలను
స్వతంత్రత ఘుమంఘుమల
మాఱుపు పూలు కొమరు మిగిలె!
పెరయేలుబడి సిగ్గుపెర పైట జార్చుచు
స్వాతంత్ర్య మారుతపోత మొలసె!
ఆనందమున
జవాహరులాలు కోయిల
అభినవోదయగీతి యాలపించె!
ప్రాణేశు శాశ్వత ప్రస్థానమున
పతివ్రత లీగు
మతిచెడి బ్రతుకు రోసె!

గాంధి దైవజ్ఞమణి
ముక్త కంఠమునను
శాంతి పంచాంగ శ్రవణమ్ము సలుపుచుండె!
సర్వజి ద్వసంతోదార సమయమందు
గాలి పులకించె!
పులకించె కణకణమ్ము!

[1947]

# వేగుచుక్క ఉదయించెన !

అంతులేని కాళరాత్రి
అంతమందెనా నిజముగ !
విశదంబుగ ప్రాగ్దిక్కున
వేగుచుక్క ఉదయించెన !

సర్వజి ద్వసంత ! నీదు
సందేశం బెంతవిన్న
ఎన్నిసార్లు విన్నగాని
విన్నదె వినవలతు నేను !

ఓహోహో ! మా స్వరాజ్య
జయభేరీ ఘాంకారము
దిక్కులెల్ల పిక్కటిల్ల
మ్రోయింతుమె ఇంతలోన !

పెరవారల తంత్రాంగము
సరివారల మంత్రాంగము
కసపిసమని కాళ్ళక్రింద
మట్టగించి మఱి నడతుము !

యువకవి కోకిలలారా !
ప్రజాహృదయ పతులారా !
వెచ్చని మీ నవ గీతుల
వెలిగింపుడి దెసల యెదల.

[1947]

# మానవతిరో!

భగవ దాదేశ
మెప్పు దేపని నొనర్ప గలుగునో
దానినే చేయగలము గాని
మన తలంపులు నిజమౌనె !
మానవతిరో !
ఎంటు కారాటపడెదవే ఈ విధాన ?

కురియవలె నన్న
వానలు కురియ గలవె ?
కాయవలెనన్న
ఎండలు కాయగలవె ?
ఆసపడినంత
సంపద లబ్బగలవె ?
భగవదిచ్ఛానుగతములై పరుగుగాక !

ఆస దోసం బెఱుంగ,
దా యాసవలన మోసబుద్ధి జనించు,
ఆ మోసబుద్ధి
లోక విద్రోహమునకు దారులను వెదకు,
లోక విద్రోహ మాత్మ విద్రోహ మగును.

*[1947]*

# తిరుప్పల్లాండు

హరినీల కోమల శ్యామలదేహా !
క్రూరకంస నిసృష్ట ఘోర చాణూరమల్ల నిబర్హణ
మహిత బలిష్ఠ బాహాయుగళ !
నీదు పాదారవింద
సౌందర్య సమధిక సంపత్సమృద్ధి
బహువత్సరమ్ములు బహువత్సరములు
బహు సహస్రాబ్దముల్
బహుకోటి లక్ష వర్షముల్
కొఅలేక వర్థిల్లుగాక !

అడియేసులకు నీకు నెడబాటు లేమి
వేనవే ళ్ళేడులు విలసిల్లుగాక !
దక్షిణ వక్షాన దప్పకాభరణమై
నిత్యము వసించు అమ్మవారికిని,
వలకేల వెలుగుచు
ప్రతిభట పటలి దహియించివేయు
సుదర్శనమ్మునకు,
సైన్య విన్యాసావసరముల
మొరసి జయవెట్టు
శ్రీ పాంచజన్యమ్మునకును,
బహుసహస్రాబ్దముల్
బహుకోటిలక్ష వర్షముల్
కొఱలేక భద్రమౌగాక !

కైంకర్య పరులై రం
డంకురార్పణపు మట్టితో
కల్యాణ మంటపమ్మునకు.
భోగదాసులను మా పొడకు రానీము.

తరతరమ్ములనుండి
దైవతాంతరము
తంత్రాంతరమ్మును
మంత్రాంతరమ్ము
సాధనాంతరమును
సాధ్యాంతరమ్ము
విషయాంతరము లేక
వెలసెడి వారము.

ఆ లంక దిరుగాడు నసురాళి నెదిరి
అరికట్టి సురుమాడు
అంబుజాక్షునకు
అభిలషింతుము మంగళాశాసనంబు.

మూల ప్రకృతిజేరి
స్థూల సూక్ష్మములు తనువులు
బాధ నొందకముందె వచ్చి
అన్య ప్రయోజనాయాస దూరులము

మా సంఘమున జేర
మనసయ్యేని -
అభ్యంతరములేదు
అరుదెండు వేగ.
దేశదేశమ్ములు తెలివొందునట్లు
కోరిక మెయి
"నమో నారాయణాయ"
అనుచు పాడుడు
మంగళాశాసనమ్ము.

బ్రహ్మాండ ఘాడ నిర్వహకణ్లై దక్ష
రాక్ష సాక్షౌహిణీ ప్రమధన దీక్ష
అల హృషీకేశు దాస్యము సేయు కులము
నధికరించియు
తత్పదాబ్జముల్ పట్టి
వేమాఱు నోరార నామముల్ నుడివి
భగవద్విముఖ పూర్వవాసనల్ విడిచి
బహుసహస్ర సహస్ర వర్షంబు
లిట్లె అలర జేయుడు
మంగళాశాసనంబు.

నేను నాతండ్రియు వాని తండ్రియును
వాని తండ్రియు తాత
వాని తండ్రియును తాతయు
ఇట్లేడు తరములనుండి
తలకక
దాస్యంబు సలుపు చున్నాము.
శ్రవణ తిర్నక్షత్ర సమయంబునందు
తరణి గ్రుంకెడు వేళ
నరసింహు డగుచు నావిర్భవించి
ప్రహ్లాద విరోధి
ఘన శాత్రవు
హిరణ్య కశిపుని ద్రుంచు నతని
బాలారిష్ట మంటకుండంగ
ఆలపింతుము
మంగళాశాసనమ్ము.

జ్వాలను నేలెడి దీప్తిగల మాలవోలె చెలగు
సుదర్శన చిహ్నంబు
వెలుగు భుజముల

తరతరమ్ముగ
అనన్య కైంకర్య పరులమై గడపుచున్నాము.
కపట రణమ్ముల గడితేటి పోరు
బాణుని సేనతో
బాహు సాహస్రి
నెత్తురు జొత్తిల్ల
తుత్తునియలుగ ఖండింప
వర పరాక్రమ చక్ర మంపు
అఘటన ఘటనా సమర్థున
కెపుడు నాచరింతుము
మంగళాశాసనమ్ము.

సురచిర ఘృతపూర్ణ సుప్రసాదంబు
పట్టెడు విడియంబు
భవ్యహారములు
మహిత కుండలములు
మలయ గంధమ్ము
కరుణించి

దాసుల బరిశుద్ధిచేయు
ఫణిరాజవైరి విభ్రాజిత ధ్వజున
కాచరింతుము
మంగళాశాసనమ్ము.

తమ కట్టివిడుచు పీతాంబరం బూని
సాపడ మివులు ప్రసాదంబు మెసవి
తాలిచి వీడు తోమాలలు దాల్చి
సేవించువారము.
చెప్పిన పనులు చక్కగా దీఱిచి
శ్రవణోత్సవమున
ఫణిరాజు శయ్యపై బవళించి
కోర్కె సేవ సాయించెడి
శ్రీమనోనాథ !
ఆచరింతుము
మంగళాశాసనంబు.

దేవర వారల సేవచేసికొన
స్వామి !

మా నొసళుల వ్రాసిననాడె
అహమును, కైవల్య, మైశ్వర్య ముడిగి
పుత్ర పౌత్ర కళత్ర మిత్రులతోడ
దాసు లుజ్జీవించు ధన్యత గలిగె.
నాణెంపు రోహిణీ నక్షత్రమందు
ఉత్తర మథురలో నుద్భవం బంది
కాళియ ఫణి ఫణాగ్రముల నర్తించి
కంసుని ధనువును ఖండించినట్టి
అధిప !
నీ కిదె మంగళాశాసనమ్ము.

పరమ పవిత్ర !
ఓ పద్మాకళత్ర !
ఒక తప్పు తగపు గల్గక
ధరాసతికి దివ్యహారంబగు
తిరుకొట్టియూరి
వరప్రపన్నులకు నిర్వాహకోత్తముడు
తావక దాస్యైక భావాభిమాని
శ్రీసెల్వ నంబి పోలిక

సర్వశేషి వగునీ
కనాది దాస్య ప్రయుక్తుండనై రహించుచు
నమో నారాయణాయ
అని తిరునామమ్ము లన్నియు బలికి
ఆచరించెద
మంగళాశాసనమ్ము.

పరమ పావనుడగు పరమేష్ఠి శార్ఙ్గి విషయమై
పాయించె
విల్లిపుత్తూర వెలసిన మునిరాజు విష్ణుచిత్తుండు
ఈ తిరుప్పల్లాండు
నెంతయు ప్రేమ
నీకాల మాకాల మేకాల మనక
మననంబు సల్పెడి మహితాత్మ లెల్ల
శౌరి కెప్పుడు
"నమో నారాయణాయ"
అని సల్పుదురు
మంగళాశాసనమ్ము.

— *ద్రావిడమునుండి.*

*[1937]*

# బాపూజీ !

నీ పాళమ్ములు నచ్చినట్టి ఘనుడేనిన్
        నీ పదస్పర్శకై
రేపున్ మాపును వేచియుందురట !
        ఆ లీలానిదానంబు సు
శ్రీ పూర్ణ స్వయ మభ్యనుష్ఠిత భవ
        త్సిద్ధాంత శుద్ధాంతమా ?
బాపూ ! తావక మందహాస సుషమా
        వాల్లభ్య సౌలభ్యమా ?

ఇనుప పులులను నూలుపోగునసె గట్టి
ఆటలాడించి తే మంత్ర పాటవమున ?
అది యెచట జిక్కె నీకు వజ్రాయుధమ్ము ?
వెన్నలో కత్తులను కోసివేసినావు !

సత్య రక్షణకునై సతిని, సుతుని, దన్ను
        అమ్ముకొన్న నరేంద్రు నెమ్మి వలన,
చలిచీమనేనియు చాద్రొక్క నేరని
        మతమేలు నేలిక మమత వలన,

అంత్యజునకు మధురాంబువు లొసగి ప్రా
	ణమువోయు నృపతి బాంధవము వలన,
తననారి నరక బంధము వదల్పగ పట్టు
	పట్టి నెగ్గిన దేని పుట్టు వలన,

నిగ్గుదేలిన భారత నీతి యెల్ల
కరువునం బోసి నిను జేసె కమలభవుడు !
నీదు సిద్ధాంత వర్తనల్ నిరుకుదప్ప
కీ మహా సత్యమును వెల్లడించుగాదె !

నామ జపంబు సల్పుచు,
	మనః పరిశోధన జేసికొంచు ను
ద్దామము సత్యమార్గమున
	తప్పక వర్తిలు రాజయోగి ! నీ
నామము బంధ మోక్ష పరి
	ణామము, దుర్దమ దుష్ట చంత్ర సు
త్రామ లయాభిరామము,
	చిరంతన భారత శక్తి ధామమున్.

[1948]

# సర్వనిర్వాహకా!

అపచారంబులు పెక్కు సల్పితిని,
దుర్వ్యాపారముల్
సుంతయుం బ్రపచేసుండ నొనర్చితిన్ బహుళముల్,
నాస్తిక్య దుస్తంత్ర మంత్ర పరాధీనత
పిన్న పెద్ద యను భేదం బెంచ
కున్మాదినై యపలాపించితి నెల్లరన్
శరణు
దేవా, సర్వనిర్వాహకా!

భవ పారంపరి ఛిన్నమౌ ననియొ!
పాపంబుల్
విరామంబు లేక
వినూత్నంబులు, నద్భుతంబులును
నే గావించు చున్నాడ;
నీ వ్యవసాయంబు విశ్లేషిక దుష్ఫల మటన్
భావంబు గుర్తింతు :
నా యవశత్వంబున కేది హేతువౌకా !
దేవా, సర్వనిర్వాహకా !

కృషి సర్వంబును దారి తీసెడిని
దారిద్ర్యాంధకారానరున్,
విషయం బెంత విమర్శ చేసినను
పాపిష్ఠంబె మిష్టంబగున్;
మృష గా దింతయు,
పర్వులెత్తు హృదయం బిష్టానుసారంబు
దుర్విషహ ప్రక్రియ,
నేమి సేయుదును ?
తండ్రీ, సర్వనిర్వాహకా !

రోసంబన్నది
నా మనంబునను నేలో లేమ లేశంబు !
అభ్యాసం బెంతయు పోసువిద్య యనిన
ప్లాసాటి కొనాటికిన్
నా సీత్కారము
చీమ పట్టినట్లైనన్ గాని బాధింపదే,
దీ సంబంధము త్రెంపినన్ తెగ
దదేమి ?
సర్వనిర్వాహకా !

మృగతృష్ణల్ పలె
విత్త వృత్తములు దారిన్ నిండె కన్పండువై;
విగతాత్మేతర నాన భావములు
వేవేల్ చెప్పినన్
తప్పని ఛప్పగు లెల్లన్ విహాసింప
పర్వులిడు చిత్తం :
బుత్తలం పడి-
నెంతగ నేమన్నను-
లాభముండదు గదన్నా !
సర్వనిర్వాహకా !

ఆనందోన్మద వృత్తిగంతు లిడుదున్
వ్యామోహ సందోహముల్ పూనన్-
మైమఱ పంత యెక్కడిదో!
ఆ పొంగెల్ల నేమౌనో
ఛిన్నమైనన్ కొంచెము తల్లక్రిందు లయినన్!
ఆ కోప, మా తాప, మా దీనత్వమ్ము మను
హద్దు పద్దెఱుగవోయీ,
సర్వనిర్వాహకా!

పున్నెం బంచును పాప మంచును
గురుల్ బోధింప-
ఆ తక్షణం
బెన్నన్‌రాని విరక్తి గల్గు,
నిక నే నేపాపముం జేయ నం
చెన్నో ఒట్టులు పెట్టుకొందు:
ఇది నాకేనాటి ప్రారబ్ధమో!
అన్నీ వెంటనె గంగలో గలియునయ్యా,
సర్వనిర్వాహకా!

పురుషార్థంబుల గూర్చి
గంటలఁడిన్ బోధింతు,
డంగై
మహాపురుషుం డీత డటంచు
శ్రోతలు మనమ్ముల్ కానుకల్వొప్పగా :
పరమార్థంబగు శ్రోత వోయి
పరముం ప్రాపింతు రవ్వార;
రీ పరమాన్యాయము నేరు బద్దెదరో నాపై !
సర్వ నిర్వాహకా !

ఆశ్లేషైక సుఖాన మై మఱతు,
పై నంతంత
సంసారపుస్ విశ్లేషమ్ములు గ్రమ్మి
దిమ్మ దిరుగన్
వెఱ్ఱెత్తి మొఱ్ఱో యటం
చే శ్లేష్మమ్మున బడ్డ యీగవలె
కూయింబెట్టుచున్నాఁడ,
నా వైక్లబ్యమ్మును మాన్పి
ఆదుకొనరావా ?
సర్వనిర్వాహకా !

మనమా, చిక్కదు :
చిక్కినట్లు కనిపింపన్
సంతసం బంది
నాల్కను హస్తంబుల
దాపకేస భజనార్థం చేసు ప్రేరింతు;
నే మసుకొన్నన్ ఫల మేమి ?
వానికె భయంవా, భక్తియా ?
పైగ -
నా మనమున్ వానినె చేప ఎట్టా
నను జంపన్
సర్వ నిర్వాహకా !

పూర్వుల్ పెటిన కట్టుదిట్టములలో
పొలుల్ పరీక్షించు,
దుర్గర్వాయుక్తల జూపు,
తా నరుగప పోకర్ చూచుకోలేదు;
నా నిర్వాహం బెటు లింక ?
నీ మనసులో నే వేగగాలేను:
మద్గుర్వాజ్ఞన్
పడుచుంటి నీ పదములందున్
సర్వనిర్వాహకా !

ఉదయంబాది
ననేక పర్వ్యసన దుర్వ్యాపారంబులం జిక్కి
క్రుక్కుడునేగాని
తదీయ మూలమును గన్గొ
కోర్కెయుం గన్న,
దీ మది నా కేదియో మందుపెట్టినది !
నా మర్యాద పాటింప
సన్మత స్వత్త్వం బొసరింతు
దాని కయుప్రాసస్ :
సర్వనిర్వాహకా !

హారిపే డిప్పుడు లేదు -
తద్భరిత వృత్తాంతమ్ములం గూర్చి
నే పరుషంబుల్ పలిపేడు పల్కినను -
నా స్వాంతంబు మాడావి;
దీపరిసిన్ దానికి బుద్ధిపచ్చెనని యెంచిన్
తక్షణాంతానినే
మరలన్ వాగపల మ్మిప్పటిదె సుమ్మా !
సర్వనిర్వాహకా !

*[1948]*

# బాష్పాంజలి

అంతరించెనా మహత్త్ర రాశాజ్యోతి !
        అస్తమించెనా అహాస్కరుండు !
సాగరములు పొంగి క్షమ మ్రింగివేసెనా !
        కమలమిత్రు డింక కానరాడ !

కానరాడా, విశ్వ కల్యాణ వితరణ
        నిరవద్య సత్య సందేశహరుడు !
కానరాడా, లోభకారణ రణపిపా
        సా నిర్వారణ దివ్య శాంతిదూత !
కానరాడా, దుర్వికార పురా డురా
        చార నిస్సార ణాచారకర్త !
కానరాడా, విశంకట నిరాతంక హిం
        సాగ్ని సంశమ నోద్య దమృత వార్ధి !
కానగారాడె, జగదేక మానవుండు !
అగపడడె, మా దరిద్రనారాయణుండు !
కనుపడదె, బోసినవ్వుల గాంధితాత !
నిండెనా నూటపాతిక యేండ్లు నపుడె !

సత్యమ ! నీకు దిక్కెవరె ?
        శాంతమ ! ని న్గనువార లెవ్వరే ?
నిత్య మహింస ! జోత లిక
        నీ కెవ రిత్తురె ? ఓసి రాట్నమా !
ప్రత్యహమున్ నినున్ గొలుచువా
        రెవరే ? ఉపవాసమా ! ఫల
ప్రత్యయదీక్ష నీదు విభవం
        బిక చాటెడువార లెవ్వరే ?

పాడు కలయేమొ ! ఇది నీలివార్తయేమొ !
పడనివారలు వేసిన వాడుకేమొ !
అనియె అనుమానమగుచుండె మనమునందు
అస్థికలు గంగలో గల్పునపుడు గూడ !

కరముచందుగాంధి ! కమనీయ గుణకంధి !
        రామఘున్ పరాత్మ ! ఓ మహాత్మ !
తల్లిదండ్రి లేని పిల్లల మము జేసి
        అమరలోకమునకు నరిగినావె !

ఒక డొక చెంప గొట్టినను
　　నొండొక చెంపను జూపుమన్న క్రీ
స్తుకు సిలువంబడం గలుగదో!
　　అటువంటిదె హిందు ముస్లిము
ప్రకటిత సర్వనాశ విని
　　వారణ శాంత్యనువాక పాఠివై
వికట విరోధికిన్ ప్రణయ
　　భిక్ష నొసంగెడు నీకు గర్గెనే?

మంటనార్పబోయి మంటలోననె పడి
　　మ్రందిపోయినట్టి చందమయ్యె;
మరణ మెప్పుడైన మనుజుల కున్నదే,
　　హంత హిందువగుట స్వాంత ముడుకు.

మత మహోన్మాదులకు నింక మంచి చెడ్డ
రానవచ్చునె? తన కధిష్ఠానమైన
మతమునకె నీ తనువుతోడ చితిని పేర్చె
నాథురాము గోడ్సే! ఏమనంగవచ్చు!

గావంచాయును నుత్తరీయమునునై
కాయంబు స్వాతంత్ర్య దీ
క్షావేశాగ్ని గరంగిపోయినను
మాకై ! — భ్రాతృహత్యా కలం
కావేగావిల మత్త చిత్తులరునై ! —
అయ్యో ! అహోరాత్రమున్
నీవీ చేసిన సేవకున్ ఫలముగా
నిన్ ద్రేల్చుకొన్నా మిసీ !

కాటుకపూసె సంకరు డొకండు
భవద్వచనామృతమ్ము కనన్
పాటిత మౌఢ్య రోగమయి
పర్వెడు భారతజాతి మోమునన్;
కాటికి బంపి నీతనువు
గంపెడు చీకటి మోచితెచ్చు నా
పోటు పటేలు, సున్నితపు
బూవు జవాహరు జూపి పోతివా ?

నీ నిశ్వాసమె ప్రాణవాయువుగ
నీ నిర్వాహకంబే తను
త్రాణంబై తగ గూడుగట్టిన పురా
తత్త్వ చ్ఛలాభాసమున్
కానల్ కోనల బట్ట జోపి, సమతన్
సాధించుకో గంకణం
బూనం గల్గిన నీదు పంచముల
కయ్యో ! యెవ్వరిం జూపితో !

లవణము, జైళు, లాశ్రమ
తలమ్ము్లను, మాలల పూరి కొంపలున్
వివిధము భారత ప్రకృతి
విస్తృత వస్తుచయంబె శోకమై
వివశత నందె; ఒక్క జననీ
సహజన్ములె కాదు, ఉన్న యీ
భువి నలుమూల లేడ్చెడిని
పోయిన నిక్కపు జోతి కోసమై.

ఒక దేశమ ? ఒక జాతియ ?
సకలోర్వర బర్వు సర్వ జాతులు నీపై
నొక యాస పెట్టుకొన్నవి:
అకటా ! నడిదారి నిన్ను నాహరించెన్ !

ఉగ్రవిధి ప్రయుక్తము,
మదోద్ధతమౌ పరదాస్య శృంఖలన్
వ్యగ్ర మనస్కు డైన భర
తావని నాయుధ మొండు లేక స
త్యాగ్రహ దీక్ష గైకొని
స్వతంత్ర నొనర్చితి, భారతీయ యో
ధాగ్రసరత్వముం గని
జగంబు కరంబును విభ్రమింపగన్ !

నీపాళమ్ములు నచ్చునట్టి ఘనులేనిన్
నీపద స్పర్శకున్
రేపున్ మాపును వేచియుండిరి, నినున్
దీవింప నర్థించి రీ

వ్యాపారమ్మున కర్థమేమి ? నిజ బో
ధాధ్యాస పారమ్యమా !
బాపూ ! తావక మందహాస సుషమా
బ్రహ్మానుసంధానమా !

శశికళ జాఱిపోయినది,
సర్వము జిమ్మను చిమ్మచీకటే !
విశదిమ తోచునా ? ఇనుడు
వేయి కరమ్ముల నాదరించునా ?
విశసిత పైత్రమైన యవి
వేక మతాంధ్యము లంతరించునా ?
వశమఱి పక్షియై మిడుకు
భారత జాతికి ముక్తి గల్గునా ?

శాంతి శ్శాంతి శ్శాంతి
శ్శాంతి ర్ద్యౌ ర్వాయు రగ్ని రాపో భూః
శ్శాంతి స్తే దివ్యాత్మన్ !
శాంతి ర్గాంధీ మునీంద్ర ! సర్వం శమ్.

[12 ఫిబ్రవరి 1948]

# *15 ఆగస్టు, 1948*

బాపూజీ పరితః ప్రవృత్త కృషి
సాఫల్యంబునం జేసి దు
ర్వ్యాపారైక శరణ్య పుణ్యజన
నిష్క్రాంతిన్ స్వతంత్రోత్సవం
బాపాదిల్లె; తదీయ వార్షిక మహో
ద్వ్యాసాంగమం దేము దీ
క్షా పాణిగ్రహణమ్ము సల్పెదము
హింసాదూర లోకార్థమై.

ఆనా డిచ్చటి సంగతుల్ తలప
నేడైనన్ గగుర్పాటగున్ !
మానంబున్ దిగద్రావి, దాయల మహా
మాత్సర్య హుంకారముల్
వీనుల్ గాడిన నోర్చి, తత్కృత దురా
వేశ స్వతంత్రోత్సవ
శ్రీ నీర్మింగిన కంట జూచితిమి—
రజ్వీ దత్త భద్రస్థితిన్.

కాలం బిట్టులు మాఱునంచు, మన
సంకల్పంబు లీడేఱునం,
చీలో నిట్లు స్వతంత్ర పౌర సుషమా
హేవాకము గ్గాంతు మం,
చీలా గిచ్చట శాంతి భద్రతలతో
నేముందు మంచున్ మదిన్
హేలామాత్రము నాడు తోచెనటె !
రజ్వీర్ష్యాగ్ని వర్షార్భటిన్.

శతసాహస్ర కృతజ్ఞతాంజలులతో
శశ్వ జ్జయ స్ఫూర్తితో
వితతానంత మనోబ్ధి వీచికలతో
విస్రబ్ధ వాగ్వృత్తితో
అతుల శ్రీ సముదార దీధితులతో
ఆనంద మింపొందు నీ
గతి స్వాతంత్ర్య దినోత్సవ మ్మిక
నిరాఘాటంబుగా సాగుతన్.

పేదల యెండు గుండియలె
పిలిచి పిప్పి యొనర్చ నెంచు దా
యాదుల బుజ్జ గిజ్జుమనునా ?
కృతధర్మ సుపర్ణసస్య సం
పాదన లాలసన్ కృషి
సమర్ధన సల్పున రాజకీయ హ
ల్యా దరహాసపాత్రు డిక
నైనను రాగల యీదినమ్మునన్ ?

బాపుజీ శాంతి సందేశ భరిత భరత
ఖండ వాతావరణమం దకాండ జన వి
నాశ సూత్రాంకురము తనంతన నశించు,
బాహ్యా దోహద మెంతగా పట్టు వడిన.

కొంపలు దీసి సోదరుల
    కుత్తుక లొత్తి యమాయక ప్రజన్
తంపులు వెట్టి శాంతి సుఖ
    తంత్రులు తెంపి కలంచి లోకమున్
ముంపగ ధర్మపన్నముల
    బోలిన సూత్రము లుగ్గడించు నా
కుంపటిగాంధ్రుు కానబడ
    కుందురుగావుత భారతావనిన్.

# పటేలు

భరతాదు లేలిన స్వర్గ ఖండమ్ము
నిరుపమ ధర్మైక నిలయమ్ము మాదు
పుణ్యభూమిని ముక్కముక్కలు చేసి
గణ్యత స్వేచ్ఛను గల్పించినట్లు
మాయ పేలా ల్వేచి మఱి లేచిపోవు
మాయి కాంగ్లేయుల మనసులు కలగ
వారల స్వప్నముల్ భగ్నము ల్గాగ
భారతైక్యమును సంపాదించి పెట్టి
భారత జాతికి బలము చేకూర్చి
సార జీవితము స్వేచ్ఛకు ధారవోసి
గాంధి దేశికునితో గలయంగ బోయె
గ్రంథిల పరతంత్ర ఘనకుఠారుండు
పావన గణతంత్ర పక్షపాతుండు
సేవానురక్తుండు శిష్ట సక్తుండు
లోపల మెత్తని లోహపూరుషుడు
మా పటేలునకు నమస్సహస్రములు.

# *26 జనవరి, 1951*

నా నవభారతావతరణ
క్షణ మంగళవేళ భారతీ
ప్రాణపదమ్ములై పరగు
ప్రాక్తన దివ్యఋషి ప్రబోధముల్
మానస నంద నాంచిత
సుమమ్మున తుమ్మెద మ్రోతలై యెదో
వీనుల లీలగా దవిలి
వేగిరపాటు ఘటించు చూడ్కికిన్.

వేదోత్తుంగ ధరాధర ప్రసృతమౌ
వేదాంత పాథస్స్రుతిన్
నాదేశమ్మున పుణ్యసారమున
నానందాను సంధాన వి

ద్యా దిగ్దర్శన దివ్య సస్యము ప్రభూ
తంబైన, నానారుతో
గాదెల్ నింపుకొనెన్ దిగంతములు!
తద్గర్వంబు మేల్కొల్పెదన్.

కత్తుల్ కట్టుట ధర్మ నిర్వహణమే,
కావ్యంబులన్ గూర్చుటల్
చిత్తస్ఫూర్తి సుపృత్తికే, పసుగడల్
శ్రేయః పద ప్రాప్తికే
వేర్తృత్వంబు ప్రపంచ భద్రతకె గా
విశ్వైక లక్ష్యంబుగా
తత్తాదృక్ప్రతిభన్ స్ఫురించిన మదాత్మ
ప్రజ్ఞ మేల్కొల్పెదన్.

ఆత్మవంచన పరవంచ నానురక్త
రక్తపాతైక సక్త పరాక్ప్రపంచ
మునకు సంక్రాంతి గూర్ప బ్రస్ఫుట మొనస్తు
నమర భావానుషక్తి నా ఆత్మశక్తి.

# ఖర ఉగాది

విక్రృతి వికార చేష్ట లగు
        పించిన వాంగ్లులు నా యమేరిక
న్లొకటయి పన్ను తంత్రమున
        నూరక డూ బసవన్న యన్న పో
లిక తెగ నాడిపోవ నల
        లేకి తురుష్కుల రాజ్య, మింక నీ
వొకడవె తక్కువన్నయటు
        లో ఖరుడా ! దయచేసినావురా !

ఖర ! నీ వాడిమి తోచెరా అపుడె
        సంగ్రామ మ్మవశ్యమ్ముగా
జరుగంబోవు నటన్న ట్రూమను రణో
        త్సాహోక్తులంబట్టి; కొం

దఱు కోశాలు తయారు చేసికొనుచు
న్నా రప్పుడే: వారు నీ
కరణ మ్మిత్తురు పేద నెత్తురులు :
నీకా, జాలి అవ్వారికా ?

ప్రకృతి నడుమను ధనికవర్గమ్ము నడుమ
నలగిపోవు సామాన్య జనమ్ము లెల్ల
నందన దలంచి యాసతో నుందురనిన
ఆశ యెంతటి బలవంత మైనదో కద !

ఏది యెట్లున్న శాంతి వాంఛించు టొకటె
మా గురులు చెప్పి చనిన ధర్మంబు గాన
నీ యుగాదిని పరమేశు నిట్లు వేడె
దను తథాస్తు దేవతలు తథాస్తనంగ.

స్వార్థపర దేశసేవకు శాంతి యగుత !
శాంతి చెఱచెడు వారికి శాంతి యగుత !
చాటు బేరములకు సర్వశాంతి యగుత !
కంతిరి మహాత్ములకు పూర్ణశాంతి యగుత !

*[1951]*

# ఆశాస్యము

వ్యాసాది ప్రతిపాదితార్థ నిచయ
వ్యాఖ్యాన విఖ్యాతి వి
ద్యా సారాయిత శిష్య సంతతులు
లోకాలోక పర్యంతమున్
శ్రీ సంపూర్ణ మొనర్ప, నాస్తిక జన
శ్రేయో విధేయ క్రియా
ఖ్యా సార్ద్రీకృత చిత్తవృత్తిమెయి
బొల్పౌ రామకృష్ణుం డిలన్.

కాలీ మాతృ కటాక్ష వీక్షణ సుధా
కల్లోలినీ మజ్జనో
న్మీల న్నిర్మల కాంత కాంతి తతి
కుంఠీభూత ధీ జాడ్య లో
కాలోక ప్రచుర ప్రజాగణ సమ
స్కార స్ఫుట ద్ధర్మ దీ
క్షా లీలా మధు కోరక ప్రకరు
డాశాసించు నాతం డిలన్.

మాయా మోహిత నాస్తిక ప్రకర
        నిర్మర్యాద వాచా భ్రమి
స్ఫాయ ద్విభ్రమ మగ్నమాత్ర నిచి
        తాపాతాల దౌర్గత్య లో
కాయాస ప్రశమోద్ధృతి ప్రవణ
        విజ్ఞానైక దివ్యప్లవ
స్వీయామోఘ వచః ప్రచారు డత
        డాశీశ్శ్రీ నిలన్ బ్రోచుతన్ !

ఉపనిష దుజ్జ్వలాంతర
        రహోర్థ సమర్థక మూఢలోక బో
ధపద సువిస్ఫుర త్స్వరలతా
        కలి తాతత సూక్తి మాధురీ
సుపరిచితి ప్రమోదపరి
        శోభిత భారత భారతేతర
వ్యపగత జాతిగర్వ నుతి
        హారు డతండు జగమ్ము లేలుతన్ !

*[అక్టోబరు 1951]*

# యోగము

నడువుము ద్వంద్వ సంహతి
        కనంబడ నంతటిదాక; రెండె క
న్పడు నట; పోయిపోయి కనినన్
        కనిపించును సర్వమొక్కటే
యుడుగని కాంతియై నిరుప
        మోజ్జ్వలమై పరమాత్మ; అందులో
నడగెద వీవు, నీవె పర
        మాత్మవు నౌదువు — కాకయుందువున్.

*[1951]*

# నా దీక్ష

తెలుగుదేశము నాయది, తెలుగువాడ,
తెలుగు నా మాతృభాష, మా తెలుగు తల్లి
పేరు పెంపులలో నొక్క వీసమయిన
పేదవడకుండ జూచుట నాదు దీక్ష.

ఎచట నున్నను మచ్చర మెడల జేసి
కలుపుగోలు తనంబును గలుగజేసి
తెలుగు తల్లికి తొల్లింటి వెలుగుతోడ
నవకళామోద మొసగుట నాదు దీక్ష.

పరుల మేరలకొఱ కాసపడను నేను,
సూది మోపినయంత నాచోటు విడువ,
పోరు కోరను, కవిసిన నూరకుండ
నేది యెటులున్న ధర్మమే నాదు దీక్ష.

పెత్తనము పేరితో మాదు నెత్తిమీద
చేయి పెట్టెడు వారికి చెంపపెట్టు,
మనసు కలిపిన వారికి మాడుపట్టు,
నవ నవోన్మేష శుభరక్ష నాదు దీక్ష.

చెఱిగి పోవని నాలుగు చెఱగు లొరసి
తఱిగి పోవని సిరిసంపదలను బెరసి
అన్నిటను సాటిలేనిదై హాయి మెఱయు
నా తెలుగుతల్లి నరయుటే నాదు దీక్ష.

[జూలై 1951]

# మా అవలె

రేషన్లు రైసట్లు హృదయ వైశాల్యంబు
దిగనాటి పోయెడి దినదినమ్ము;
బ్లాకు మార్కెటువోలె లంచగొండి తనంబు
తెగబడి పోయెడి దినదినమ్ము;
ఆఫీసరులువోలె ఆర్భాట కమిటీలు
తెగ బరువయ్యేడి దినదినమ్ము;
యూ యన్ వొ పోలిక నుత్తమాదర్శముల్
తెరచాటు కథలయ్యె దినదినమ్ము;

పెద్ద కబురులు చెప్పుచు పెత్తనంబు
నత్తవారిల్లుగా నేలు స్వార్థపరులు
పెరుగు చుండగ నింక నెవ్వరిని తిట్టి
కట్టి కొట్టిన శాంతి భంగంబు తొలగు ?

తలయొక బ్లాంకు చెక్కు, మది
దండి సిఫారసు లద్దు కాగితం,
బిల నిరుపేద జీవితములే
తమ నంబరు పెన్సు కూల్సు కొం
పలె తమ ప్యాసు బుక్కులును,
మాటల పోగులె లాంగుటర్ము స్కీ-
ములునుగ పెద్ద లుండ, నెటు
పొంగును శాంతి సుధాతరంగముల్ ?

బ్లాకు మార్కెట్టు మాపగ కమిటీ వేయ
ప్రెసిడెంటు బ్లాకు మార్కెట్టు పెద్ద,
యాంటీ కరప్షను కమరు సబ్ కమిటీకి
కార్యదర్శులు ఫస్టు క్లాస్ కరప్ట్సు,
కంట్రోల్సు నడిపించు కార్పొరేషనుకు డై
రెక్టరుల్ కంట్రోలు లేని ఘనులు,
రేషనింగ్ బోర్డు కుర్చీలు బెంచీలును
సన్నబియ్యపు కన్నుసన్న బంట్లు,

కంచి మేకకు తోడేళ్ల గార్డియన్సు!
కటకటా! కాలకర్మముల్ కలసె నిట్లు!
మొండి బ్రతుకయ్యె, మూరెడు ముందుకూగి
ఆఱు బారలు వెనుకకు జాటినాము!

షోకోస మేవా స్కీములు
వాకౌనుచే ఫ్యాషనయ్యె; ప్రజలధనముతో
ఆకాశమందు నెగిరెడి
పోకడలే గాని వారి పోషణ 'నిల్లే'.

పెద్ద పెద్దల టూరింగు, హద్దులేని
కుక్కగొడుగు స్కీములు, దిక్కుమొక్కులేని
పెద్దకంట్రాక్టు, పీలిచి పిప్పిచేయ
రేగె తిండికి గుడ్డకు రేషనింగు.

కలుగ దగినంత ప్రజలకే కలుగుగాని
లేదు ప్రజడబ్బు వేస్టు కే రేషనింగు!
లేదు గుప్తదానమున కే రేషనింగు!
లేదు బ్లాకు మార్కెట్టుకు రేషనింగు!

"మిస్సే మీ" లను నౌక్కరుండు కడుపున్
మేవాలతో నింపుచున్
రస్నావేయుచు పైకి; ఇంక నౌక
రంతా నాన్సెన్సేల్సేం దినన్
బస్సీ తిండికొ౽అంత యుండ దని
వాక్పాండిత్యమున్ జూపు, సీ!
ఇస్సీ! ఇంత యెఱుంగరో, ప్రజల
కేవీ తేరసంపాదనల్?

చూపులకు సాఫ్టు, మాటల చొఱవ కాష్టు,
పై కతికరెస్టను, రొటీనులో కరప్టు
నగు నతడె గెజిటెడు పోస్టునందు గిఫ్టు!
ప్రజకు మాత్రము లాయట్టి బారు స్ట్రిక్టు!

మాఅవలె, మాటిపోవరె, మాఅరున్న
ప్రజ కడుపుమంటయే మార్చివైచు: నేడు
గాలమును మ్రింగు చేపలు గారు వారు,
తెలిసికొను డింకనేన్ తిమింగిలగిలాలు.

*[1952]*

# రాష్ట్రసాధన

ఉన్నతోద్యోగమ్ము లున్నంతపఱకును
　　కేరళుల్ తమిళులు దూరుచుండ,
ప్రాజెక్టులాది యావశ్యకమ్ముల కెల్ల
　　అలవదేశంబె ముందడుగువేయ,
పండించి తిండికై పరులకు చేజాచి
　　ఎండుచు తెలుగులు మండుచుండ,
తమ పట్టణములందె తాము పరాయిలై
　　దెసతోప కాంధ్రులు దేవురింప,

ఆంధ్రరాష్ట్రము కావలె ననుట తప్పె ?
తెలుగుపంట, తెలుగుసొమ్ము, తెలుగుకండ
తెలుగువారికి గాని యీ దీన దశను
ఎంతకాలము నలిగిపోయెదము మేము ?

మన యింట పరుల పెత్తన మేమి యనికాదె
　　సత్యాగ్రహంబులు సల్పినాము ?
మనసొమ్ము నితరులు తినిపోయి రనికాదె
　　ఉపవాస దీక్షల నూనినాము ?

మన కధికారముల్ పొనరలే దనికాదె
సహకార నిరసన సలిపినాము ?
మనక్షేమ లాభముల్ మసియయ్యె ననికాదె
కారాగృహమ్ముల జేరినాము ?

తలలు కలుపుక రండని పలికినపుడు
బ్రిటిషువారిని తెగ విమర్శించినట్టి
పెద్ద లాపాటనే వెళ్లబెట్టి రిపుడు !
మాట నిలుకడ తప్పి రీమాత్రమునకె !

మన ప్రధాని మాటె మనకు సిద్ధాంతంబు
ఆంధ్రరాష్ట్రి మొకరి నడుగ నేల ?
దానమా ? ఇదేమి తద్దినమా ? మూల్గి
చీది, ఒక్క దేదొ చేయి విదుప.

డంకాపై గొట్టి నిరా
తంకంబుగ హక్కు చూపి దర్పము మీఱన్
అంకించుకొందు మంతే,
ఇంకన్ పెద్దఱికములకు నిట తావున్నె ?

[1952]

# అంతే!

నన్నయ తిక్కన్నలు బొక్కినవి
కాళిదాసులు దంచిన అటుకులు.
ఇక మే మంటారా?
ఇంగ్లండ్ అమెరికా రష్యా
మోచేతులు దిగజారిన
పాయసం చప్పరించాం:
మా పెదవుల రుచి అదే.
చిన్నయ సూరి నడుములు విరగగొట్టడమేకాదు,
డాడీజానికే ప్రాణం తీస్తాం.
మా సీమలో భావకవులు
మా పొరుగుల అభావకవులు
మాలో అహంభావ కవులు
సర్వదుంబాలా కవు లున్నారు.
సహృదయులకు
ఏకీభావమో
మూకీభావమో
అంతే!

[1952]

# గణతంత్రం!

ఇది గణతంత్ర భారతం,
భారత్ దటీజ్ ఇండియా!
కాన్స్టిట్యూషన్ ఫోటోలో
ఫండమెంటల్ రైట్సు
బ్లాక్సు అండ్ వైట్సు!
కాని నేటి చరిత్రంలో
వైట్సు వైట్సే,
బ్లాక్సూ వైట్సే!!

తన భావానికి ప్రజ ఎదురైతే
"డామ్ దీ పాపులర్ విల్" అనే
మహా వారసుని మంత్రదండం
ఆడించే దీ గణతంత్రం!

ఒక్క వ్యక్తి యెవరిని చెప్పితే
వానిని ఎన్నుకోకపోతే
అమాంతం అధికారం పోయే
గణతంత్రపు తంత్రం మాది!

పదవులకోసం ప్రాకులాడుతూ
ప్రజల విశ్వాసం గిరివిపెట్టి
పదవి రేసులకు పాలుపడే
మహాగొప్ప గణతంత్రం !

రెండుచోట్ల ప్రజలు తన్ని తరిమితే
ముఖ్యమంత్రి పదవి లభించే
గూడు పుఠాణీ చీకటిదారుల
తారాడే ఘన గణతంత్రం !

మేం గెలిస్తే అది డిమోక్రెసీ,
ప్రజ లితరుల గెలిపిస్తే
"డిమోక్రెసీ ఇన్ డేంజర్ !"
"ఇన్‌టిమిడేషన్ ఆఫ్ వోటర్సు !"

మా బ్లాకు మార్కెట్టుకు చిరాయువు !
మా కరప్షనుకు దీర్ఘాయువు !
మా డిమోక్రెసీకి బ్రహ్మాయువు !
ప్రజానీకానికి పాతికాయువు !

[మార్చి, 1952]

# దిగుడు బావి

ఇది ఆంధ్రం —
కాదు కాదు అంధ్రం —
కాదు విశాలాంధ్రం —
కాదండోయ్ మహాంధ్రం!

మా హృదయం
విపులాశయ నీరంధ్రం.
ఒక్క మాటకు —
మాది కర్మ భూమి.

రాముడు మా దౌహిత్రుడు,
కృష్ణుడు మా జామాతృడు,
మా తాత ముత్తాత తాత
ఆ కన్యా గంగాతట
మాక్రమించుకున్నాడట !
ఆంధ్రుడైన ఆపస్తంబుడు
అఖిల భారత ధర్మ స్తంభుడు.
శాతకర్ణి — రాజ రాజు —
ప్రతాపరుద్రుడు — కృష్ణరాయలు —
ఒక రేమిటి ?
మా వారంతా పెద్ద పెద్దలే !
మా పెద్దలు పెద్దపెద్దలే ! !
ఇది — అది — ఇంకా అది —
అది — అది — మా భూతం !

'గతకాలము మేలు వచ్చుకాలము కంటెన్'
అన్న వాణ్ణి
దులిపేశాం,
వెలివేశాం.
ఉజ్జ్వల భవిష్యత్తు
మా కలలో,
మా తలలోని ఊహాలలో !

ఇక వినండి, వర్తమానం :
మేమంతా హర సంతానం,
మాసీమ వినేత్ర కాననం,
ఇదండీ మా వర్తమానం.

అంతా పల్లకి యెక్కాలని
అనుకుంటూ కుమ్ముకుంటూ
త్రోసికొని త్రోసికొని పోయి పోయి
చూతుము గదా,

ముత్యాల పల్లకీలో
అరవో, తురకో, మరకో!!!
ఎవరో!
ఎవరైతే నేం?
మనవాడు కాడు గదా?
ఏతరాన్నైనా మన రక్తసంబంధం
లేదుగదా, లేదు గదా? అని
పరకాయించి పరకాయించి
లేదని నిశ్చయించి యించిన మీదటనే
ఏకసూత్రంగా
ఏక గాత్రంగా
అంటామోయ్
"ఓం ఛాయ్, ఓం ఛాయ్, ఓం ఛాయ్!"
మా వర్తమాన మిదండోయి.

ఇక భావి అంటారా?
దిగుడుబావి!

*[1952]*

# ఆశీస్సు

శ్రీ కన్నెగల మేరమీఱ దొాక,
దర్థిన్ భార్యలన్ మోయు దా
నేకాలమ్ము నొాకం, దొాకండు చెలి
సోదేగాని వేఱేమియున్
లేకుండున్; జగ దాదిదంపతుల యీ
లీలా విలాస ప్రభల్
సాకల్యంబగు గాక నాగమణి !
రాజయ్యా ! భవద్వర్తనన్.

మృగ్యం బీవిధి నీడుజోడు నెనయౌ
మేలైన బంధంబు సౌ,
భాగ్య శ్రీమతి నీకు దక్కినది,
విశ్వాసంబునం దన్మనో
భాగ్యంబుం జవిచూచి, చూఱగొని,
దివ్యంబైన నిక్షేపముల్
యోగ్యశ్రేణి ఘటించి పెంచి చిరకీర్తుల్
నింపు, శిష్యోత్తమా !

మీ గార్హస్థ్య పవిత్ర సీమలను
        మీమీ యౌవనాంభోదముల్
సాగింపంగ స్వధర్మ వృష్టుల చతు
        ర్వర్గోరు సస్యమ్ములం
దూగాడించి యశస్సు రాసులిడి
        యెందున్ దివ్యభోగమ్ములన్
జేగా భాగము గొందు నాగమణి!
        రాజయ్యా! చిరంజీవులై.

పలుకుం బొందిక, కార్యశూరత, దయా
        భావంబు, సంతానమున్
తిలకింపన్ భవదీయముల్ భరత
        మాతృ స్మేరహాసంబు, త
ద్గల ముక్తావలి, తన్మనో మధువు,
        తత్పాదాబ్జ పత్రంబులై
చలువల్ గొల్పెడు గాక నాగమణి!
        రాజయ్యా! అశాంత క్షమన్.

నాగమణి చేత, నయనిధానమ్ము చేత
సరసహృదయుని చేత, రాజయ్య చేత
వైదికాదర్శ ఫల గార్హపత్య లతిక
ప్రోపుగని పూల గుమ్మటమ్ముగ దనర్చు.

*[1952]*

# చిన్న నాన్న!

అంతలోన నవ్వే, దంతలో నేడ్చేదు!
 నవ్వుకేమి కారణంబు గలదు?
ఎవరు కొట్టిరంచు నేడ్చెద వోయన్న?
 చిన్ననాన్న! చెప్పు చెప్పు సుంత.

మోసెదు మట్టి తట్టలను —
 మోతకు అంతును పంతు లేదె? అ
భ్యాసము సేయుటా యిది
 యహర్నిశ జీవన ధార వాహమున్?
చేసెను సైగ లెవ్వరికొ!
 చిట్టయి కొట్టిన వంక జూడ, వే
దేశములోన నీ మనసు
 త్రిమ్మరు చున్నదిరా? కుమారకా!

ఆకలివేళ కేడ్పుటయు
నావల నిద్దురవేళ కేడ్పుటల్
నీకును మాకు బంధములు;
నీ కవి రెండు లభించెనేనియుం
జేకొన కింక మా మమత
జిందెడు పిల్పులు పట్టనట్లుగా;
నీ కనుదోయి ముందు హావ
ణిల్లెడు దృశ్యము లేవి? చెప్పరా.

మాదెస నీ కనుల్ తిరుగ
మమ్మనె చూచెదవన్న భ్రాంతి మే
మేదియొ పల్కుచుందు, మది
యింతయు నీచెవి దూరకుండునా?
నీదగు వీనుదోయి గడు
నిండిన తీయని పాట యేదిరా?
నీ దరహాస చంద్రికల
నిగ్గుల దేలెడివా డెవండురా?

[అక్టోబరు, 1952]

# రాష్ట్రసిద్ధి

నలుబది యేండ్లుగా కలగనన్
    నిజమయ్యెను నేడు; కొంతలో
కలిగెను కొంత నిర్మితి
    యఖండ మహా భవనమ్మునందు: మా
యిలు నొక రూపమందెనని
    యింతకె యెంతయు పొంగిపోవు నా
తెలుగుల పున్నెముల్ వరుస
    తీర్చుత నల్లడ తోరణమ్ములన్.

ఇల్లని యేరుపడ్డ పయి
    నెక్కడ వండుట, పండు టెక్కడం
చెల్ల విశేషముల్ సవద
    రించుకొనంగల; మెందు క్రొత్తలో

నెల్లను క్రిందు మీదులుగనే
        కనిపించును, రోజురోజుకున్
మెల్లగ హంగు లన్నియును
        మేకొను సౌష్ఠవ ముల్లసిల్లగన్.

చిన్నది యిల్లటం చొకడు,
        చిందర వందరయం చొకండు, కూ
ర్చున్నను పీట వేయరని
        యొక్కడు- నందఱు నన్ని తీరులన్
బన్నుట కేడ్వగావలెనొ,
        నవ్వగ బోలునొ ! ఎవ్వరింటి పెం
డ్లన్నటు లున్న నాదు తెలు
        గన్నల కన్నుల మబ్బు వీడునా ?

ఎనుబదియేండ్ల పండు మన
        కిచ్చెను దైవము పెద్ద దిక్కుగా
ననుచు నదృష్టముం బొగడు
        చా పెను పందిరిక్రింద గూడి నం

దనవన సౌఖ్య మొందక
        యథాయథమై చని యిల్లు పాడువె
ట్టనె తలపోయుచుండి రకటా !
        ఒకవంక పునాది మీదనే.

పదవుల కోసమై పగలు
        పట్టి కడాని తెలుంగు మేడపై
పదు లొాక నాలు గేడులకు
        ప్రాణములొడ్డి గడించుకొన్న హ
క్కు దలగిపోవ, తక్కొరులు
        కోడిగముల్ పచరింప, నూడిగ
మ్మొదవగ జేయు పూనికల
        బోవు మనుష్యుల నేమనన్వలెన్ ?
జనతంత్ర రక్షణమ్మున
కనుచున్ ప్రెసిడెంటు రూలు కనువు పఱచు నా
జనము కలలు గనుచుండిరొా
తెనుగులు మునువలెనె కనులు తెఱవరటంచున్ !

(1 అక్టోబరు 1953)

# త్రిమూర్తుల సంసారము

తంపుల మారియై తా మూడు లోకాలు
నొక్కకడకు దెచ్చు నొక సుతుండు;
ముక్కుపై కోపము, పోలు పొందును లేని
రూపము గలుగు పుత్రుం డొకండు;

నలుగురి నోళ్ళలో నలిగిన యిల్లాలి
కట్టడ సేయగా గాదు తనకు;
తన యాసనంబైన తామరసము మెక్క
తన వారువము పొంచి కనుచునుండు;

నడ్డి విఱుగంగ నెపుడు కుండలను జేయు
పెడతెగని వృత్తి; సంసార మిట్టు చట్టు
బండ లగుటనె కిమ్మనకుండె బ్రహ్మ
పార్వతీ ప్రాణపతి నెత్తి పగులగొట్ట.

కఠినాత్మురాలు నుల్కదు పల్క దొక భార్య,
మఱియోర్తు పొరుగిండ్ల మరగియుండు;
కొడు కనంగుడు, వాని దుడుకు కేడ్వనివారు;
లేరు, వారింపగా నేర రెవరు;
ఎప్పుడు కఱచునో యెటు జాఱిపోవునో
యనిపించు పెనుబాము తనకు శయ్య;
వాహంబు చూతమా, పాములమేతరి
శయన ముద్వే లోగ్ర సాగరమున;

ఈ విధంబున సుఖలేశమేని లేక
సకల బాధలు బెట్టు సంసార మరసి
త్రిజగతీ సుఖపోషణ దీక్షితుడు - ము
కుందు డగు జగన్నాథుడే కొయ్యదాయె !

గణపతి యెక్కు నెల్కను గుటుక్కున మ్రింగ
భూషాభుజంగముల్ బుస్సుమనును;
ఆ భుజంగముల నాహారించు టెపుడని
కొమరు వాహనము నిక్కుచును జూచు;
పార్వతి యెక్కిన పంచాస్య మెప్పుడు
గజవక్త్రు మీదనే కన్నువేయు;
గంగకున్ గౌరికి క్షణమైన గిట్టదు;
కంటి మంటలు చంద్రు గాసిపెట్టు;

అకట ! కకవికలై దిద్ద నలవిగాని
తనదు సంసారమును జూచి తనువు రోసి
సృష్టి సంహార దక్షుడౌ శివుడు గూడ
వేఱు గతిలేక వాసుకి విషము ద్రావె.

[ఆగష్టు *1953*]

# దివాంధము

గృహ రథ్యా విద్యుద్దీప కలాపాలు,
లక్షోపలక్ష నక్షత్ర జ్యోతులు,
హిమకర జ్యోత్స్నా వితానాలు,
ఖరకర కర సహస్ర చ్ఛటలు,
దర్శన సహస్రారధారా జ్వాలలు,
ఇన్నింటను ఏకమై - విమలమై -
సత్యమై - నిత్యమై - నిర్వికల్పమై -
బహిరంతః పరివ్యాప్తమై
ప్రజ్వరిల్లు పరంజ్యోతి.
ఉన్నవి - లేకేమి ? కన్నులు - అయినా
జీవుడు దివాంధము !
కను లున్నవి చక్రాలవలె - కాని
రాగ పరాగ పటల బంధురాలు !
కానరావు, వెలుగింతయు కానలేవు.
ఈ చీకటి పక్షికి
అణువణువున పరిణామం
కణకణము కిరణధామం
అవునా ఏనాడైనా ?

*[1953]*

# ఆర్తి ప్రబంధము - ౧

["బలవా నింద్రియగ్రామో, విద్వాంస మపి కర్షతి" అను గీతాసూక్తి కొక వ్యాఖ్యాత 'అపి' శబ్దమున కేవకారార్థము చెప్పి వ్యాఖ్యానము వ్రాసినాడు. దానికీ ఆర్తి ప్రబంధ ముదాహరణ ప్రాయము.

నాయకుడు విద్వాంసుడు, వేంకటేశ్వర భక్తుడు, సాధన పరుడూను. అప్పు డప్పు డతనిలోని కామమోహము లతనినిని అంధుని జేసివేయుచుండును. అతని లోని యీ ఆంతర ద్వంద్వ సంఘర్షణ పరిణామమే ఈ ఆర్తి ప్రబంధ సారాంశము.

ద్రావిడములోని ఆర్తి ప్రబంధమునకును దీనికిని నామ సామ్యము మాత్రమే.]

ఈ పశుత్వమ్మునకు నంత మేమి లేద ?
ఈ త్రపాహీనతకును హద్దేమి లేద ?
అగ్గిలో బుగ్గియై చదు వాఱిపోయె,
కంచెపై బడ్డ బట్టయై కలగె మనసు.

నమ్మకమ్ము ఘోర నరకాన బడద్రోసి
కోర్కి విషఫలమ్ము కొఱికి కొఱికి
ఇహము పరము చెడగ నేమగుచుంటినో!
ఎట్టు లంతమగునొ, యీ చరిత్ర!

పసుపు పూసిన పుటలోన పసిడి వ్రాల
వరుస శ్రీరామ చుట్టి నే వ్రాసికొన్న
సరస కావ్యములో నపస్వరము పలికె
విరస ఘట్టము: పరిణామ విధ మదేమొ!

పూలు పఱచుకొన్న పుత్తడి పలకపై
తెలియకుండ పాము తిరుగుచుండు;
ఇట్టె కాటువేయు, అట్టె మైకము గ్రమ్ము!
బ్రహ్మవ్రాత చెఱుప వలతు లెవరు?

నీవిడిన దేహ మిది, మతి నీ విడినదె
నడపువాడవు నీవె, యంత్రమను నేను,
కీర్తియును నీదియే, అపకీర్తి నీదె,
సుఖము దుఃఖమ్ము నీవె, చూచుకొను తండ్రి!

ఇహ పరమ్ముల నడపంగ నీవె యంటి,
వెలుగు బాటను నను నడిపింపుమంటి
బాగు నోగును నరయ నీ భారమంటి,
నాది యేదియు లేదంటి, నాదు తండ్రి !

వేంకటేశ్వర ! నా యిలవేల్ప వీవె,
వెలుపలను లోను వెలిగెడి వేల్ప వీవె,
వేల్పు లందఱిలో దొడ్డ వేల్ప వీవె,
శరణ మంటిని, నాకు రక్షకుడ వీవె.

చక్రమున పాప నక్రమ్ము సంహరించి
శంఖ మోంకార నాద ప్రసాద మొసగ
భవ సముద్రమునుండి కాపాడుకొనుము
నన్ను గజరాజవరద ! ఆపన్ను, శరణు !

*[1954]*

# ఆర్తి ప్రబంధము - ౨

మాయా జాలమునందు జిక్కుకొని
    నిర్మర్యాద వృత్తిన్ పర
శ్రేయస్సాధన దీక్ష దక్ష మతి నిస్సీ!
    చంపుకొంటిన్, మహా
పాయం బందున జిక్కుకొంటి నిక నీ
    పాదాబ్జ సంసేవ కే
వాయిన్ వేడికొనంగ గల్గుదును?
    నీ భారంబు, శ్రీనాయకా!

ఒక సత్కర్మము జేయలేనయితి,
    నెన్నో కర్మ బంధంబు లం
తక దుర్దాంత కుఠార ధారల కనం
    తాబ్దంబు లగ్గంబుగా

నకటా ! నెత్తికి జుట్టుకొంటి బ్రతిలి
ప్రార్థంబునున్, మాటి మా
టికి వారించెదు నంతరాత్మ నిను
బాటింపంగ లేనైతిరా !

కుమతి ప్రోద్బల మూని మున్గి కలిలా
కూపారమం, దంతలో
సుమతిం గాంచెద, నొట్టువెట్టుకొనెదన్
శుద్ధాంతరంగంబునన్;
ప్రమ యెందేగునొ ! తత్‌క్షణార్థమున
నిర్మర్యాద దుర్మార్గ వి
భ్రమ మెట్లెక్కడినుండి వచ్చిపడునో,
వశ్యుండనై పోవుదున్ !

జననం బందితి వేదశాస్త్ర విలస
త్సంపన్న గేహంబునన్
నను విద్వాంసుని నీవ చేసితివి,
పుణ్య ప్రాప్య మీ యోగముం

గనియున్నందుకు సార్థకంబుగ మెలంగన్ లే
కహో! నిత్య నూ
తన దుర్వారక సృష్టి స్రష్టకు ననంత
శ్రాంతి కల్గించితిన్.

ఎఱుగక తప్పు చేసిన
క్షమింపగ నీకొక సాకు గల్గు; నీ
వెఱుక యొసంగినన్ తెలిసియే
అపరాధ పరస్సహస్రముల్
అఱుతను గట్టుకొంచు ప్రళ
యమ్ము నెఱింగిన కారణమ్మునన్
దుఱపిలు వింత దోషిని
గనుంగొనియుంటివె యెందు మాదృశున్?

ఘోరంబైనది పాపసంచయము,
త్రోవల్ తప్పి గమ్యానకున్
దూరంబైతి, నెడారి నెండబడి
అంతున్ పంతు లేకుండ నీ

క్రూరంబైన ప్రయాణమున్ సలుప
నాలో శక్తి లేశమ్ము లే
దౌరా ! ఒక్కడుగేని ముందు పడదయ్యా !
నీదె భార మ్మికన్.

జ్ఞాన సంచయ మిచ్చి మార్గమ్ము చూపి
కాంచితివి నాదగు ప్రయోజకత్వ మింత;
ఏ వెలగబెట్టునది లేదొకింతయైన
కాచుకోవలె నీవె నీ కన్న కడుపు.

ఈ స్థితిని గూడ నిన్ను గన్నెత్తి చూడ
చూపుచుంటివి తండ్రి ! నీ శ్రీపదములె;
ఎంతదయ ! తప్పిపోయిన ఈ సుతుపయి !
కన్నతల్లి యెఱుంగును కడుపుతీపి !

తల్లి పద్మావతీ ! నాదు తండ్రి, శ్రీని
వాస ! శ్రీవేంకటేశ్వరా ! పథము దప్పి
తిరిగి సుడివడి వచ్చిన దీన సుతున
కాశ్రయం బిత్తు రెంత దయార్ద్రమతులొ !

*[1954]*

# చావు!

చావ వలసియున్న
సంసార జంజాట ముడిగిపోవ
చావు మొక్కసారె;
ప్రతిదినంబు
నూఱు పర్యాయములు చావ
నేమి లాభమయ్య ?
ఎంచి చూడు.

[*జనవరి 1955*]

# విన్నపము

అపగత మానమత్సరు
లహంకృతి దూరులు
సర్వదా భవత్కృపకు సమర్థ పాత్రములు
శ్రీపద చింతన సర్వజీవనుల్
ప్రపదన శూరులౌ
గురుల పాదములే శరణంటి
నాథ !
నీ కృప కనురూప మెల్లను
వరింతు భరింతు చరింతు తన్మతిన్.

[జనవరి, 1955]

# తిరుమల

ఆయువు తీఱెడి యవసరమందు
కరణముల్ వడి చెడి కలగకముందె
ఫణిపతి శయనుడౌ వర వేంకటేశు
డాదరించిన మహోద్యాన శోభితము
కమలాక రాత్యంత కమనీయమైన
అల తిరుమల పాద మా(శ్రయింపుండు.

అప్పుడె విప్పారు నబ్జంబులట్లు
మృదు మనోహరములౌ (శ్రీపాదములను
వాఙ్మనస్సుల నిల్పు వారల కెల్ల
జన్మ జరామృత్యు సకల రోగములు
నశియింప జేయు వేంకట శైలవాస
రసికుడౌ కృష్ణ పర(బ్రహ్మ మొకడె.

గోవర్థనంబెత్తి గోగోప గణము
కాపాడిన ఘనుండు, (శ్రీపాదములను
లోకంబు లెల్లను లోగొనియేలు
పరమోప కారియు, పరమ శేషియును

నైన సర్వేశ్వరుం డాదరించినది
ఒక తిరుమల చాలు నుడుప పాపములు.

దివ్య పుష్పంబులు దివ్య తీర్థములు
దివ్య దీపంబులు దివ్య ధూపములు
పరభక్తి దెచ్చి విష్వక్సేను లాది
అఖిల సూరిగణంబు సాష్టాంగ మెఱగి
ధన్యత గందురీ ధరణీ ధరమున
వేంకటేశ విహార విమల వైభవము
తిరుమల మన కిచ్చు పరమ సామ్యంబు
భగవ ద్గుణానుభవంబు మోక్షంబు.

ప్రీతిమై ఓం నమో వేంకటేశాయ
యని యంజలించెడు నఖిల దేహులకు
పూర్వ కర్మంబులు, ముందు కర్మములు
సకలంబు సమయుట సత్యంబు గాన
రూఢి స్వరూపానురూప కార్యములె
భగవత్సమాశ్రితుల్ వారు సల్పుదురు.

ఆగమ సారమౌ అమృత మూర్తియును,
కొలది గొప్పల యెన్నికలు లేక యేలు
సమదర్శి, వేంకటాచల నాథు గూర్చి

అత్యుజ్జ్వల శరీరు, డఖిల లోకైక
పరమాశ్రయుం, డాదిపురుషుండు ననుచు
పొగడుట యది యొక్క పొగడిక యగునె ?

హేయ గుణుండనై యెల్ల భంగులను
పతితుడ నైన నాపయి గరుణించి
ప్రేమమై దివ్య తేజోమయ మూర్తి
తిరుమల వసియించి దరిసెనం బిచ్చు
వేంకటేశ్వరునకు పెను పొగడ్తగునె
నిర్వాహకుండన నిత్య సూరులకు ?

అద్భుత రూపంబు నద్భుత శ్రీయు
చెందామరల నేలు నందంపు గనులు
బింబాధరంబును విమల నీలాంగ
మొప్పార దివ్య తీర్థోపేతమైన
తిరుమల వేంచేసి దరిసెన మిచ్చు
నిఖిల హేయ ప్రత్యనీక కల్యాణ
వర గుణరాశి శ్రీపతి యా వికుంఠ
ముననిత్య సూరుల మనుచు నాథుండె.

తండ్రి తాతలకు ముత్తాత తాతలకు
మూలమై శ్రీసేన మొదలియాళ్వారు

లాదిగా పరమప దావాసులైన
సూరు లర్పించెడి సుమములు విరియ
జెలువొందు జలధర స్నిగ్ధ వినీల
కోమలాంగుడు దివ్య గుణగణశోభి
యగు శ్రియఃపతియెసుం డస్మదాదులకు
నిరుపాధిక స్వామి, నిత్యసేవ్యుండు.

మంజుల రవములై మలయు నిర్ఝరుల
వెలసెడు తిరుమల వేంచేసి యుండి
దివ్య మంగళ రూప తేజో విభూతి
తండ్రి తాతల నెల్ల తరియింప జేసి
నట్టి వేంకటపతి కన్ని వేళలను
విడువక కైంకర్య వృత్తి సల్పుదము.

శఠగోప మౌని ప్రసాదించినట్టి
వేయి పాశురముల వెలయు నీపదిని
శ్రీపాదముల నెల్ల పృథివి నాకాశ
మాక్రమించిన వేంకటాచల నాథు
నుతి నభ్యసించు సున్నతులకు సకల
సన్నుత కైంకర్య సామ్రాజ్య మబ్బు.

—*తిరువాయ్‌మొళి నుండి*

*[1955]*

# భామినీ విలాసము - ౧

అతుల పరార్థ సంగమున
స్వార్థ పరత్వము వీడుచున్, గుణాం
చితుల నభేద భావమును
జెందుచు, చిత్తమునన్ స్వభావ సం
భృత సముదాత్త దివ్యరస
వీచిక లుబ్బ, సమర్థుడై కవి
స్తుతుడయి యొప్పు నొక్క పురుషుం
డనిశమ్ము జయమ్ము గాంచుతన్!

అతి పరిచయమ్ము చేత మర్యాద తగ్గు
తఱచు కలియుటచే ననాదరము గలుగు
మంచి గందపు గట్టెను మలయ గిరిని
భిల్ల సతి వాడదే కట్టె పుల్లగాగ ?

కన్నులు చల్లగా గను
    జగంబులు వీనిని, వీని శుభ్రతన్
మిన్నగ జెప్ప నొప్పు, పర
    మేశ్వరు డీతని గోరి నెత్తిపై
నెన్నిక మీఱ బెట్టుకొనె,
    నిట్టి జగత్ప్రియు చంద్రు జూచి యీ
తెన్నున మూతి ముడ్చితివి
    తేకువమాలి యిదేమి ? పద్మినీ !

మనసు లోక హితమ్మున మరిగియుండు,
పలుకులు విశిష్టములును, దివ్యములు కృతులు,
ఆర్య సన్నుత మాకృతి: అవని బుధుల
సకలము నలౌకికం, బెన్న శక్యమగునె ?

'నను విడచి తుమ్మి ముద్దిడికొనియె నకట !
తుమ్మెద' యటంచు మాలతీ ! తూల నేల ?
పాదములు నాల్గు గల్గ నౌ పశువు, పదము
లాఱగుట 'పశువున్నఱ' యగు నతండు.

తెలివి తక్కువవాడు కోతికి నొసంగె
ఆణి ముత్యాల హారము; అదియు దాని
నాకె, వాసన చూచె, నంతటను మడిచి
చక్కగా బెట్టికొనియె నాసనముక్రింద.

జలముల కెల్ల నేతవు,
ప్రశస్త మణీగణ ముండు నీకడన్,
బలితపు పర్వతమ్ములకు
బాపెదు భీతిని, సాగరా! మహా
త్ములకు మహాత్ము డంద్రు విబుధుల్
నిను, నిన్నె గ్రహింపరా దనన్
ఇలను జనావలంబి యని
యెవ్వని వ్రేలిడి చూపగా దగున్?

అడిగె బరపుష్టముల, నలుగడల దిరిగి
చెట్టు చెట్టును బరికించె, తుట్టతుదకు
తుమ్మెదకు నిన్ను బోలు వృక్షమ్ము జగతి
నగపడనె లేదు మాకందమా! ఒకండు.

వస్తు వది యెంతగా గుణవంతమైన
దోష మొకడున్న నింద బొందును నిజమ్ము;
ఘన రసాయనములకు రాజనగ దగియు
పాడు వాసనచే వెల్లిపాయ బోలె.

ఉఱు ముఱిమినంత మాత్రనే ఉదరిపడుచు
పుడమి బడి పూట గడవని బుడుత యయ్యు
తల్లి యొడినుండి దుముక సిద్ధపడు, తనువు
కూడ దీసుక, సింగపు గొదమ వడిగ.

కన్ను లఱమూసి హాయిగా గంధగజమ!
ఇట్లు నిదురించుచున్నా విదేమి చెపుమ!
అవల పరిణామమున విషమగు మృగేంద్రు
బద్ధవైర మనుక్షణ వృద్ధి నంద.

బిట్టుఱుముచున్న మేఘంబు విదిపినట్టి
జలకణమ్ముల గ్రహియించు చాతకమ్ము:
ఆశ్రితుడు దాత పరుషోక్తు లాడుచున్న
కి మ్మనక యోర్చు గత్యంతరమ్ము లేక.

[జనవరి 1955]

# భారతసారం

గణగణ గణగణ
గణా గణా
గణ రాజ్యపు ఘంటానాదం !
భం భం భం భం
భం భం భం
గణ తంత్రపు శంఖారావం !

సమాజవాద
ప్రమాణ రూపం
పంచశీల మణి
మంజుల దీపం గణగణ....

ప్రభిన్న కొరియా
పరమ హితం
ఇండో చైనా
హితచరితం
శాంతి యహింసల
శుభసందేశం

స్వతంత్ర భారత
ప్రపంచ దేయం గణగణ....

హైడ్రోజి నాటం
బాంబుల వాటం
శాంతి కవాటం
క్రాంతి స్ఫోటం
పండిత నెహ్రూ
ప్రశస్త పాఠం
అభినవ భారత
విభవ కిరీటం గణగణ....

అమెరికా బ్రిటన్
పైకి పఠారం
చైనా రష్యా
లోన లొఠారం
సామాన్య ప్రజ
సుఖ సంహారం
అరికట్టుటె నవ
భారత సారం గణగణ....

[26 జనవరి 1955]

# మా పౌరుషము

ఓరుంగంటి పురమ్మునందు
ప్రథనోద్యోగమ్ము తోపంగ
నాంధ్రోరు క్రూర కుఠారధారలకు
తామో తామొ లక్ష్య మ్మటం
చారన్ నాల్కలు
మోము పుల్లగిల
మూర్ఛాయత్తులై
యాదవుల్, తౌరుష్కుల్, ద్రవిడుల్
కలంగెద
రపాస్త్రంబై పదాలంబమున్!

[మార్చి, 1955]

# పద్యోపహారము

"శ్రీమ దూర్జిత భూతి" విశిష్ట మాడ
పాటి వంశాబ్ధి చంద్ర ! శ్రీ పద్మభూష
ణా ! మ దాంధ్ర పితామహా ! సామవాగ్వ
సంత (!) విజయో ఉస్తు తే హనుమంతరాయ !

నాణెపు పద్మభూషణము
నవ్యవిలాసము లొల్కు మా తెలం
గాణ పురంధ్రి కంఠమున
కాలము నాటికె ! నేడు తన్మధు

ప్రాణిత మంజుగుంజ దళి
రాగరస ప్రహ్లాదినీ మహోమహః
ప్రీణితయై పునీత యయి
పెంపు వహించెను భారతాంబయున్.

ఏ యాంధ్రోద్యమమేని చప్పనగు,
నీ హృద్య ప్రసంగౌచితీ
దాయం బందకయున్న; ఎందయిన
గ్రంథాగార సంస్థాపన
ధ్యేయ మ్మంకురితమ్ముగాగ భవ
దుద్దీప్త ప్రచార ప్రభా
నాయంబై స్ఫురియించు దాని మెల
పానాడేని యీనాడునేన్.

చేయగరాని యెల్ల పని
చేసితి; వ్రాయగరాని యంతయున్
వ్రాయక మానవై; తపుడు,
పల్కగరానిది పల్కితీరి; తీ

తీయుము నొండు టబ్బురము ! (?)
దేనికి తాతకు పేరువచ్చు ! అ
బ్బాయిల నోరు తీయబడు
భావి మహాంధ్రము తీయనౌనటుల్.

'మల్లికాగుచ్ఛముల్' మరిగి, 'నీలగిటుల'
విహరించి, ఫారసీ వెలదితోడ
ఏకాంతమాడి, ఇంపెక్కు లఘ్వుల 'ముషీ
రై' పిన్న పెద్దల ననగి పెనగి,
తాతయ్య దగ్గుల దనిపి యిబ్బె యమేయ
రై యుక్త నగరికి 'మేయరు' నయి,
ఆకుపిల్లల పల్కు ప్రోడల జేసి బా
లురకు ప్రైజులయాస కొఱతజేసి—

మఱియు నుడికింప కాలేజి నిరవుకొల్పి,
నీపలుకు చేయు గుట్టు లన్నియును రట్టు
చేయబూనిన వీడవు చిఱునగవుల
పద్మభూషణ, మిది నీకు ప్రాతవరునె !

*[1955]*

# కుసుమము

కుసుమ మొక్కటిగంటి కోమలీ ! నేను
బంగారు రేకుల రంగారు దాని
పరువంపు నెత్తావి మురిపించు దాని
వెల్లి వారెడి తేనె వినువాక దాని
కుసుమ మొక్కటిగంటి కోమలీ ! నేను.

అది గభీరమ్మును
అది మధురమును
అది అపురూపము
అది అపూర్వమును !

అది అందరానిదై ఆడించు చున్నదే
ఊరించు చున్నదే ఉడికించు చున్నదే
కుసుమ మొక్కటిగంటి కోమలీ ! నేను
కంటిలో పాపయై కదలకున్నదియె.

కునికితే కుసుమమే
కనుదెఱవ కుసుమమే
తలపులో కుసుమమే
మెలపులో కుసుమమే.

ఊరించు చున్నదే ఉడికించు చున్నదే
కంటిలోపాపయై కదలకున్నదియె !
రేకలో రేకనై ఏకమయినట్లు
పూదేనె సోనలో పులకించినట్లు

పూరేకు రంగులో పొంగారినట్లు
నెత్తావి మరులలో నిదురించినట్లు
అది కలయొ, మెలకువయొ
అది కునుకొ, అదియేమొ,
ఏమిటో ఏమిటో
ఎరుక కందని తీరు !

రేకలో రేకనై ఏకమయి పోతి
నేను కనుపడలేదు
'నేను' వినబడలేదు
కుసుమమే కనిపించె
కుసుమమే కుసుమమే !!
ఎదుట, ప్రక్కల, పైని
ఎచట నేమియు లేదు
కుసుమమే కుసుమమే—
పరువమే పరువమే—
వలపులే వలపులే—
ఏమిటో ఏమిటో !!!

[సెప్టెంబరు *1955*]

# దీపావళి

దీపావళి దీపావళి
ఇంటింటను దీపావళి
వీధి వీధి దీపావళి
వాడ వాడ దీపావళి
ఊరూరను దీపావళి
దేశమంత దీపావళి ! !

ఈ దీపావళులన్నీ
ఏకైకాలోకం
లోకైకాలోకం
అయినా——

నిరుపేదల గుడిసెల్లో
సహస్రాక్ష సహోదరాల్లో
చిక్కని చిమ్మ చీకట్లు
పేరుకుంటునే ఉన్నవి !

రిక్షా లాగీ లాగీ
దిగజారిన గుండెల్లో;

జ్ఞాతాజ్ఞాత మానవాళి కోసం
అస్థి చర్మం ధారబోసే
పేదరైతు అమాయకపు నవ్వుల
తెర వెనకాతల;

గనగన మండే కొలుముల ప్రక్కను
ఎఱ్ఱగ కాలిన ఇనుప కమ్ములను
సమ్మెట వ్రేటుల సాగగొట్టే
కమ్మరి చెమ్మట మబ్బుల్లో;

అదృష్ట వంతులు ఆనందించే
ఇనుపపెట్టె పెను మేడలకోసం
నల్ల రాళ్ళను నలినలి చేసే
నరయంత్రమ్ముల నిశ్వాసాల్లో;

గణతంత్రం పేరు చెప్పి
ధణు తెగిరే ఉపన్యాసం
దంచేస్తూ ముంచేస్తూ
తిరిగే ఘనుల అంతరంగాల్లో;

కట్టించే దేవళాల
పెట్టించే ధర్మశాల
వెనకాతల మెలిక తిరుగు
ఇరుకుల బేరపు దారుల్లో;

నీతి ధర్మ పన్నాలను
చాతుర్యం చూపిస్తూ
ఇంటివద్ద కలియమనే
ఉద్యోగుల నడకల్లో—
కారుకొనే
పేరుకొనే
కటిక చీకటుల దొంతరలు
వెసూవియస్ లావా పొరలు
భంగపడవు
భంగపడవు !!

సొర మంటల కడుపులలో
గురగుర మను ప్రేవుల రవములు
కడబట్టిన ఆకటి ప్రాణుల
కడపటి గుండెల దడదడ
కల అన్నల పిల్లల చేతుల
సుర సుర సుర సుర ధామ్మను !

ఇరువది నాలుగు గంటలు
చా హండీ దింపని వారలు

చా త్రాగిన దానికంటె
ఆరు రెట్లు - రోజంతకి
ఆరు గంటలే ఊరే
ఊరి పంపులో త్రాగిన నీరు
చుక్కలు చుక్కలుగా
ఆలు బిడ్డల అడలు చూచి
కను గొలుకులనుండి రాల్చే
హమాలీల ఎముకల గూళ్ళు
గాలికి కందే బంగరు చేతుల
పూలు రాలు ముత్యాల వత్తులు !!

దీపాలకు వెలుగిచ్చే
దీపా లవి : దీపావళి !
అంధకార బంధురాల
కతిదూరము : దీపావళి !

బెంగుళూరు పట్టుచీరె
కట్టుక గునిసే పట్టికి
బతిమాలి బనారసు జరీ
బుటేదారు చీర పెట్టీ;

బంగరు బొమ్మల నిచ్చి
ఉన్నదెల్ల ఊర్చి పెట్టినా
పొద్దుపెట్టి మూతిముడుచు
పై దర్జా అల్లుళ్ళకు
అప్పుచేసి అలక తీర్చి—

ఆనాటికి మురిసిపోవు
సంసారుల ఆరబోవు
ఆశావళి దీపావళి !

వత్తి వెలుగుతూ పొగ వదలుతుంది;
వెలుగు వత్తినే కాకుండా
ప్రమిదలలో చమురంతా
పీల్చివేసి మసి చేస్తుంది ! !

దీపం వెలుగే హెచ్చా ?
దీపానికి నలువంకల
సంకులమై పంకిలమై
మేకొను చీకటి హెచ్చా ?

కనుపండువు దీపావళి
కనజాలని చీకటిపక్షని
అనుకోకుడు - అందరికిని
అభిలషితమె దీపావళి :
కావలె నొక దీపావళి—
క్రాంతిభావ దీపావళి.

కొద్ది గొప్ప కొదలు లేక
పేద ధనిక భిదలు లేక
మానవ మాత్రుల ముఖములు
మహోజ్జ్వలము లొనరించెడి
దివ్యభావ దీపావళి !
కావలె నొక దీపావళి
క్రాంతిభావ దీపావళి ! !

మానవ మహిషాసురులను
మార్చివేయు దుర్గాంబిక
శరదాకాశ సుహాసం
భాసించే దీపావళి

కావలె నొక దీపావళి
క్రాంతిభావ దీపావళి!

దారిద్ర్యాంధకారం
అజ్ఞానాంధకారం
దుర్భావాంధకారం
పటాపంచ లొనరించే
మహా లక్ష్మి
మహా సరస్వతీ
మహా కాళీ
రాగారుణ నయనాంచల
రుచి విరచిత దీపావళి
కావలె నొక దీపావళి
దివ్యభావ దీపావళి
క్రాంతిభావ దీపావళి
కనుపండువు దీపావళి.

*[నవంబరు 1955]*